# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -15 గురువారం 21-9-2023 పేజీలు -4. వెల రూ.2/-





## చంద్రముఖి ఆగమనానికి రంగం సిద్ధం..

4లో

## మహిళా బిల్లు ఇప్పుడే గుర్తుకు వచ్చిందా..?



న్యూఢిల్లీ,సెప్టెంబర్20 **జనవాహిని** ):మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో గురువారం జరిగిన చర్చలో ఎస్పీ నేత డింపుల్ యాదవ్ మోదీ సర్కార్‌ను నిలదీశారు. మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడిందని ఆరోపించారు. పదేండ్లుగా ఎన్నడూ లేనిది ప్రభుత్వానికి ఇప్పుడు హఠాత్తుగా మహిళలు ఎందుకు గుర్తుకువచ్చారని ఎస్పీ ఎంపీ డింపుల్ యాదవ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే మోదీ సర్కార్‌కు మహిళలు గుర్తుకువచ్చారని ఎద్దేవా చేశారు. కాగా, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో జాప్యాన్ని ఎత్తిచూపుతూ మోదీ సర్కార్‌కు ఈ విషయంలో చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. 2010లో కాంగ్రెస్ తీసుకువచ్చిన మహిళా బిల్లు తక్షణ అమలుకు ఉద్దేశించినదయితే, 2023 మహిళా బిల్లు జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అనంతరం అమలుకు నోచుకుంటుందని ఇరు బిల్లులను పోల్చుతూ జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. 2010 మహిళా బిల్లు ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేసేందుకు ముందుకు తీసుకువచ్చామని వివరించారు.

## ఇది పాలమూరు విజయం

### మంత్రి నిరంజన్‌రెడ్డి



హైదరాబాద్ **జనవాహిని** కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు పాలమూరు విజయమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకంపై ఏపీ దాఖలు చేసిన ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్‌పై కృష్ణా ట్రిబ్యునల్ తీర్పును మంత్రి స్వాగతించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 90టీఎంసీల వరకు కృష్ణా జలాలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. తాజా తీర్పు ద్వారా సబ్ జ్యూడిస్ అడ్డంకి తొలగిపోయినట్లుగా భావించవచ్చని తేల్చిచెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఇప్పటికే కేంద్ర అటవీ, పర్యావరణ, మోటా, కేంద్ర భూగర్భ జలశాఖ, విద్యుత్ ప్రాధికార సంస్థ, కేంద్ర మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ లాంటి సంస్థల అన్ని రకాల అనుమతులు వచ్చాయని వెల్లడించారు. ఈమేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎం కేసీఆర్ పట్టుదలే ఈ విజయానికి కారణమని ప్రశంసించారు.

### మహిళా రిజర్వేషన్ బిల్లు

## ఆలస్యం చేయొద్దు

- బిల్లును వెంటనే అమలు చేయండి
- జాప్యం జరిగితే భారత మహిళలకు తీరని అన్యాయం
- బిల్లుకు కాంగ్రెస్? పూర్తి మద్దతు ఇస్తుంది
- చట్టం సమర్థ అమలుకు తక్షణమే కులగణన చేపట్టాలి
- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్20 **జనవాహిని** మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో జాప్యం జరిగితే.. అది భారత మహిళలకు తీరని అన్యాయం చేసినట్లేనని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ అన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై విపక్షాల తరఫున ఆమె చర్చను ప్రారంభించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు తెలిపిన సోనియా.. ఈ బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో నారీ శక్తి వందన్ అధినియమ్?కు మద్దతుగా తాను ఇక్కడ నిలబడ్డానని తెలిపారు. అడ్డంకులు అన్నింటిని తొలగించి మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని సోనియా కోరారు. భారత జాతీయ కాంగ్రెస్ తరపున నేను '2023-నారీశక్తి వందన్ అధినియమ్'కు మద్దతు తెలుపుతున్నాను. ఈ బిల్లు ఆమోదం పొందుతున్నందుకు మేం సంతోషంగా ఉన్నాం. అలాగే ఆందోళనగా కూడా ఉన్నాం.

## బిల్లును పూర్తిగా స్వాగతిస్తున్నా..

- భారతీయ పౌరుడిగా గర్విస్తున్నా
- మహిళా రిజర్వేషన్లకై నా సీటు సైతం వదులుకుంటా
- మహిళలు రాజకేయాల్లోకి రావాలి
- ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్
- మాదాపూర్‌లో ఇంటర్నేషనల్ టెక్‌పార్క్ ప్రారంభం

హైదరాబాద్,సెప్టెంబర్20 **జనవాహిని** మహిళా రిజర్వేషన్లలో తన సీటు పోతే వదులుకునేందుకు తాను సిద్ధంగా ఉన్న మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఇంటర్నేషనల్ టెక్‌పార్క్‌ను ప్రారంభించిన మంత్రి.. మహిళా బిల్లుపై స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ను పూర్తిగా స్వాగతిస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు. మహిళా నేతలు చాలామంది రావాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మన జీవితాలు చాలా చిన్నవని.. అందులో తన పాత్ర తాను పోషించినట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ల అమలులో తన సీటు పోయినా.. వదులుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. అంతకు ముందు టెక్‌పార్క్‌ను ప్రారంభించిన తర్వాత విదేశీ ప్రతినిధులు మంత్రి కేటీఆర్‌ను సత్కరించారు. జకీయాలకు అతీతంగా ప్రజల కోసం ఎన్నో సమస్యలను మేము లేవనెత్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశ ప్రయోజనాలకు




సంబంధించిన సమస్యలపై అందరు కలిసి నిలబడాలని ఆయన ఎక్స్ వేదికగా కోరారు. మంగళవారం పార్లమెంట్ మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినందుకు భారతీయ పౌరుడిగా గర్విస్తున్నానని ఆయన తెలియజేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిచ్చిన అన్ని రాజకీయ పార్టీల వారందరికీ కేటీఆర్ అభినందనలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కోసం సీఎం కేసీఆర్ నిర్దేశించిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం కూడా దీనిని సాకారం చేసేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినందుకు సంతోషం, గర్వంగా ఉందని ఆయన తెలిపారు. తెలంగాణలో స్థానిక ప్రభుత్వాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని ఆయన గుర్తించారు. జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు, గ్రామ పంచాయతీల్లో అమలు చేశామని పేర్కొన్నారు.



2లో

## పలుకీలక బిల్లులకు ఏపీ మంత్రివర్గం ఆమోదం

- ఏపీ కాంట్రాక్టు ఉద్యోగుల బిల్లు 2022కి ఆమోదం.
- ఏపీ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు సంబంధించిన అంశంపై కేబినెట్ ఆమోదం.

## రజకులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నరు



2లో

- ముస్లిం వాషర్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి
- నయా నిజాంకు మత పిచ్చి ఎక్కువైంది
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

## మంత్రి రోజా నోరు డ్రైనేజీ

### - బ్రాహ్మణి గురించి మాట్లాడే అర్హ్వ తలేదు
### -నగిరి టీడీపీ ఇంఛార్జి గాలి భాను ప్రకాష్

తిరుపతి,సెప్టెంబర్20 **జనవాహిని** నారా బ్రాహ్మణి గురించి మాట్లాడే కనీస అర్హత మంత్రి రోజా కు లేదని నగిరి టీడీపీ ఇంఛార్జి గాలి భాను ప్రకాష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి రోజా నోరు డ్రైనేజీ అని, ఆమె 2014లో అద్దె ఇంట్లో ఉండేవారని.. ఇప్పుడు బెంగళూర్, హైదరాబాద్ , చెన్నైఇలా ప్రతి ఊరులో ఒక సొంత ఇల్లు ఉందన్నారు. ఆమెకు ఆమె నంబర్ వన్ అనుకుంటున్నారని, మేము మాత్రం ఆమెను వ్యాంప్‌గా చూస్తామన్నారు. నారా బ్రాహ్మణి గురించి మాట్లాడే కనీస అర్హత ఆమెకు లేదన్నారు.మంత్రి రోజా నోరు పారేసుకునీ ఎప్పుడు బజారు మనిషిలా ప్రవర్తిస్తారని భాను ప్రకాష్ అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాలేదని, యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని, చేసింది చెప్పటానికి వాళ్లకు ఏమి లేదని.. అందుకే డైవర్ట్ పాలిటిక్స్ చేయటానికి చంద్రబాబును అరెస్ట్ చేశారని విమర్శించారు. టీటీడీ ఉద్యోగులకు పాదిరెడు వద్ద ఇచ్చిన ఎ÷-లాట్స్ పెద్ద స్కామ్ అని ఆరోపించారు. భూమి ఉన్న వారి వద్ద నుంచి ఎకరాకు రూ. ఐదు లక్షలు చొప్పున కొనుగోలు చేసి.. ఆ సొమ్ము టీటీడీ హుండీ నుంచి తీసుకున్నారని ఆరోపించారు. ఆదాయపు పన్ను శాఖ రిటర్న్లు తెమ్మనండి.. బహిరంగ చర్చకు తాను



సిద్ధమన్నారు. ఢిల్లీ పెద్దల అపాయింట్‌మెంట్ కోసం నారా లోకేష్ ప్రయత్నం కూడా చేయలేదని, మీడియా, లీగల్ టీమ్‌తో చర్చించటానికే వెళ్లారని భాను ప్రకాష్ అన్నారు. డబ్బు బదలాయింపు లేని దాన్ని స్కాం అని ఎలా అంటున్నారని ప్రశ్నించారు. జగన్ ఎప్పుడు సింగల్, సింగల్ అంటారని, ఆయన 2019లో సింగల్‌గా రాలేదని, తెలంగాణ సీఎం కేసీఆర్‌తో పాటు ఎంతో మందితో కలిసారని, వారి నుంచి డబ్బులు కూడా తీసుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి అన్యాయం చేయటానికి కేసీఆర్ (ఐఅఫ్‌).. జగన్ (ఏజీఐజీని)ను పావుగా వాడుకున్నారని భాను ప్రకాష్ అన్నారు.

## దమ్ముంటే ఆ మూడు సీట్లు
## మహిళలకు కేటాయించాలి

### మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలపై షర్మిల సవాల్

హైదరాబాద్,సెప్టెంబర్20 **జనవాహిని** తన సీటు పోయినా పర్వాలేదని, కానీ మహిళా రిజర్వేషన్ అమలులోకి రావాలని మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చే వరకు ఎందుకు ఎదురుచూస్తున్నారు, మీకు నిజంగా ఇవ్వాలని ఉంటే ఇప్పుడు కూడా సిరిసిల్ల సీటును మహిళలకు కేటాయించవచ్చునని సూచించారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మహిళల ఓట్లే అధికం కాబట్టి దమ్ముంటే మీ సీట్లను ఇప్పుడే త్యాగం చేయండి అని మంత్రి కేటీఆర్ కు సవాల్ విసిరారు. అలా చేసినప్పుడే మీకు నిజంగా మహిళల పట్ల చిత్తుశుద్ధి ఉందని నమ్ముతామన్నారు. మహిళల పట్ల మీకు ఎంతో చిత్తశుద్ధి ఉందని, మీవి అవకాశవాద రాజకీయాలు కాదని ప్రజలు విశ్వసించాలంటే దమ్ముంటే కేటీఆర్ ఈ సవాల్ స్వీకరించాలని షర్మిల డిమాండ్ చేశారు.తన సీటు కోల్పోయినా సిద్ధమే అని చెబుతున్న కేటీఆర్.. నిజంగా మహిళల రిజర్వేషన్ల మీద చిత్తశుద్ధి ఉంటే ఈ ఎన్నికల్లోనే మీ సీటు త్యాగం చేసి ఒక మహిళకు ఇవ్వండి. మిమ్మల్ని అడ్డుకునేదెవరు అని ప్రశ్నించారు. మీరు డబ్బాలు కొట్టుకుంటున్నట్టు మహిళా బిల్లు నిజంగా మీ



పోరాట ఫలితమే అయితే బిల్లు అమల్లోకి రాకముందే ఈ ఎన్నికల్లోనే మహిళలకు పెద్దపీట వేయాలని, మీ సీటు మహిళకు ఇవ్వండి అని కోరారు. మాటలతో చిత్తశుద్ధి నిరూపించలేమని, చేతలతోనే అవుతుందన్నారు. 119 నియోజకవర్గాల్లో 63 స్థానాల్లో మహిళా ఓటర్లే ఎక్కువని ఎన్నికల సంఘం చెబుతుందని,

మిగతా 2లో

# క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

(మొదటి పేజి (తరువాయి)

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ఆన్‌లైన్ ద్వారా, మరో సీనియర్ న్యాయవాది రంజిత్‌కుమార్, అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి నేరుగా వాదనలు వినిపించారు. అనినీతి నిరోధక సవరణ చట్టం సెక్షన్ 17%ూ% నిబంధనలను అనుసరించి గవర్నర్ అనుమతి తీసుకోకుండా చంద్రబాబుపై కేసు నమోదు చేయడం చెల్లదని.. పిటిషనర్ చంద్రబాబు తరఫున న్యాయవాదులు హరీష్‌సాల్వే, సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపించారు. 2018 జులై 26 నుంచి సెక్షన్ 17%ూ% అమల్లో ఉందన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ విషయంలో 2021 డిసెంబర్ 9న కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. టీడీపీ అధినేతను 2023 సెప్టెంబర్ 8న నిందితుడిగా చేర్చారన్నారు. 17ఏ నిబంధన ప్రకారం గవర్నర్ నుంచి అనుమతి పొందకుండానే నిందితుడిగా చేర్చి అరెస్టు చేశారన్నారు. ఈ విషయాన్ని అనిశా కోర్టు పరిగణనలోకి తీసుకోకుండా జ్యుడీషియల్ రిమాండ్ విధించిందని కోర్టు దృష్టికి తెచ్చారు. నేర ఘటన 2018కి పూర్వం చోటు చేసుకున్నందున సెక్షన్ 17ఏ పాటించాల్సిన అవసరం లేదన్న సీఐడీ వాదన సరికాదన్నారు. 17ఏ అమల్లోకి వచ్చాక అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 13 (1) (సి) (డి) ప్రకారం పబ్లిక్ సర్వెంట్‌పై కేసు నమోదు చేయాలన్నా.. దర్యాప్తు చేయాలన్నా కాంపిటెంట్ అథారిటీ నుంచి అనుమతి తీసుకోవాల్సిందేనని సుప్రీంకోర్టు, పలు హైకోర్టులు తీర్పులిచ్చాయని గుర్తుచేశారు. ఓ ప్రభుత్వ హయాంలో పబ్లిక్ సర్వెంట్లు తీసుకున్న నిర్ణయాల ఆధారంగా మరో ప్రభుత్వం వారిపై కక్ష సాధింపులకు పాల్పడకుండా రక్షణ కల్పించేందుకు సెక్షన్ 17%ూ%ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుత కేసులో గవర్నర్ అనుమతి లేకుండా దర్యాప్తు నిర్వహించడం, ఎఫ్ఐఆర్ నమోదుపై నిషేధం ఉందన్నారు. సెక్షన్ 17%ూ%ని సీఐడీ అనుసరించి తీరాల్సిందేనన్నారు. కక్ష సాధింపులో భాగంగానే ప్రస్తుత ప్రభుత్వం చంద్రబాబుపై తప్పుడు కేసు నమోదు చేసిందన్నారు. సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ పూర్తిగా చట్టవిరుద్ధమన్నారు. ప్రాథమిక ఆధారాలు లేకుండా ఏ వ్యక్తినైనా అరెస్టు చేసి వ్యక్తిగత స్వేచ్ఛను హరించడానికి వీల్లేదని అర్నబ్ గోస్వామి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. చంద్రబాబుపై నమోదు చేసిన కేసులో సైతం ప్రాథమిక ఆధారాలు లేవన్నారు.

# జీపీఎస్ సహా పలు కీలక బిల్లులకు ఏపీ మంత్రివర్గం ఆమోదం

అమరావతి: ఏపీ సీఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రిర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ బేటీ ముగిసిన అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు.విద్యాశాఖలో అతర్జాతీయ ప్రమాణాలతో ఇంటర్ నేషనల్ బా క్యూలరేట్ సిలబస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒకటో తరగతి నుంచి ప్రారంభించి మిగతా తరగతులకు విస్తరించేందుకు నిర్ణయించినట్టు మంత్రి వెల్లడించారు.
కేబినెట్ ఆమోదించిన బిల్లులు

ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ (జీపీఎస్) బిల్లుకు కేబినెట్ ఆమోదంఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇంటి స్థలం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ కల్పించేలా కేబినెట్ నిర్ణయందివ్యాంగుల ఒలంపిక్స్‌లో పతకం సాధించిన క్రీడాకారిణి షేక్ జఫ్రీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం.

కింగ్ జార్జ్ అసుపత్రి సహా ఏపీ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు 353 పోస్టుల భర్తీకి నిర్ణయం.

వైద్యశాఖలో జీరో వేకెన్సీ విధానం అమలుకు నిర్ణయం. ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుకు కేబినెట్‌ఆమోదం. అంతర్జాతీయ యూనివర్సిటీలతో కలిసి జాయింట్ సర్టిఫికేషన్ ఇచ్చేలా సవరణ. కురుపాం ఇంజినీరింగ్ కళాశాలలో గిరిజనులకు 50 శాతం రిజ్వేషన్లకు కేబినెట్ ఆమోదం.ఆధార్ చట్ట సవరణకు కేబినెట్ ఆమోదంజగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పేరిట అవార్డులు. ప్రిలిమ్స్ పాస్ అయితే రూ.లక్ష, మెయిన్ పాస్ అయితే రూ.50వేలు ప్రోత్సాహక అవార్డు ఇవ్వనున్నారు.ఆర్డీఎఫ్, కమ్యూనిస్ట్ పార్టీ మావోయిస్టుపై మరో ఏడాది నిషేధం.

ఏపీ స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ (ఎస్ఎస్‌జీ) బిల్లుకు కేబినెట్ ఆమోదం

# దమ్ముంటే ఆ మూడు సీట్లు మహిళలకు కేటాయించాలి


(మొదటి పేజి (తరువాయి)

33 శాతం లెక్కన ఈ ఎన్నికల్లో మీరిచ్చిన 7 సీట్లతో పాటు మరో 32 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీ పార్టీ ప్రకటించిన సీట్లలో మహిళలకు 33 శాతం తక్షణమే అమలు చేసి చూపించాలని, బిల్లు కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించిన రాష్ట్రంగా తెలంగాణను ఆదర్శంగా నిలపాలన్నారు. మహిళలను దారుణంగా అవమానించిన మీరే ఈరోజు మహిళల గురించి పెద్దపెద్ద మాటలుూట్లాడుతున్నారు అంటూ షర్మిల్గ ÷ర్ అయ్యారు. నిరుద్యోగుల కోసం మేం దీక్షలు చేస్తే వ్రతాలంటూ ఎద్దేవా చేసింది, మహిళా మంత్రులు లేకుండా చేసింది

మీరే అంటూ విమర్శించారు. రాష్ట్రంలో మహిళా కమిషన్ ఉందన్న సంగతే మర్చిపోయారు. ఉద్యమం కోసం బలిదానం చేసిన శ్రీకాంతాచారి తల్లి ఓడిపోతే ఆమెకు ఏ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మీ చెల్లి కవిత ఓడిపోతే కేసీఆర్ బిడ్డ కాబట్టి ఎమ్మెల్సీ పదవి ఇచ్చుకున్నారు.. అంటే మీకు మీకున్నది మహిళల మీద ప్రేమ కాదు.. కేవలం మీ కుటుంబం మీద ప్రేమ అని ప్రజల్ని మీరెప్పుడు ప్రేమించలేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

# భారీగా పతనమైన స్టాక్ మార్కెట్లు

## - 20,000 పాయింట్ల దిగువకు నిఫ్టీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్20 బుధవారం దేశీయ స్టాక్? మార్కెట్లు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడం సహా, విదేశీ పెట్టుబడులు తరలివెళ్లడం కూడా ఇందుకు కారణం. దీనికితోడు యూఎస్? ఫెడరల్ రిజర్వ్ త్వరలో? కీలక వడ్డీ రేట్లను ప్రకటించనున్న నేపథ్యంలో.. మదుపరులు ఆచితూచి వ్యవహరిస్తుండడం కూడా.. మ్మార్కెట్ పతనానికి మరో కారణం. బొంబాయి స్టాక్? ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్? 796 పాయింట్లు నష్టపోయి 66,800 వద్ద ముగిసింది. జాతీయ స్టాక్? ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 231 పాయింట్లు కోల్పోయి 19,901 వద్ద స్థిరపడింది.లాభపడిన షేర్స్?: పవర్?గ్రిడ్?, ఏషియన్ పెయింట్స్?, సన్?ఫార్మా, యాక్సిస్? బ్యాంక్?, ఎన్?టీపీసీ, ఐటీసీ, టీసీఎస్?నష్టపోయిన స్టాక్స్? : హెచ్?డీఎఫ్?సీ బ్యాంక్?, రిలయన్స్?, టాటా స్టీల్?, మారుతి సుజుకి, విప్రో, టైటాన్?భారీగా నష్టపోయిన బ్యాంకింగ్, ఆయిల్ స్టాక్స్? బుధవారం దేశీయ బ్యాంకింగ్?, ఆయిల్ స్టాక్స్? భారీగా నష్టపోయాయి. ముఖ్యంగా హెచ్?డీఎఫ్?సీ బ్యాంక్? 4 శాతం మేర నష్టపోయింది. దీనితోపాటు ఇండస్?ఇండ్? బ్యాంక్?, ఐసీఐసీఐ బ్యాంక్?,
ఎస్?బీఐ, కోటక్? బ్యాంక్?, రిలయన్స్, ఐఓసీ, బీపీసీఎల్?.. కూడా నష్టాలను చవిచూశాయి. బుధవారం టోక్యో, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి. ఒక్క సియోల్ స్టాక్? మార్కెట్? మాత్రం స్వల్ప లాభాలతో గట్టెక్కింది.మంగళవారం యూఎస్? మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. అయితే ప్రస్తుతానికి యూరోపియన్ మార్కెట్లు మాత్రం లాభాలతో ట్రేడ్ అవుతున్నాయి. ఎక్స్ఛేంజ్? డేటా ప్రకారం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు సోమవారం రూ.1,236.51 కోట్లు విలువైన పెట్టబడులను భారత్? నుంచి ఉపసంహరించుకున్నారు. ఇది కూడా దేశీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించింది. దీనితో వరుసగా 11 రోజుల లాభాలకు నేటితో బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్?లో ముడిచమురు ధరలు 1.23 శాతం మేర తగ్గాయి. దీనితో ప్రస్తుతం బ్యారెల్ ముడిచమురు ధర 93.18 డాలర్లుగా ఉంది.

# రజకులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నరు

హైదరాబాద్,సెప్టెంబర్20: ముస్లిం వాషర్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రయోజనాన్ని వర్తింపజేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఆదేశించారు. ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ముస్లిం ధోబి ఘాట్లకు, లాండ్రీ షాపులకు 250 యూనిట్ల ఉచిత పథకాన్ని వర్తింప చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ నిర్ణయంతో తరతరాలుగా దోభి వృత్తిపై ఆధారపడి బతుకుతున్న రజకులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారని ఆయన మండిపడ్డారు. ఇక గల్లీ గల్లీలో వేరే వర్గానికి చెందిన వాళ్ళ లాండ్రీ షాపులు వెలుస్తాయని, ఓవైసీని సంతోష పెట్టడానికి రజకుల వృత్తిని నాశనం చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఈ నయా నిజాంకు మత పిచ్చి ఎక్కువైందంటూ బండి సంజయ్ ధ్వజమెత్తారు. ఒక మతం ఓట్ల కోసం కేసీఆర్ హిందూ సమాజంలో ఉన్న కులవృత్తులను అణిచివేస్తున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ది మత దురహంకారమని ఆయన విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా.. బీసీల కుల వృత్తులను ఆర్థికంగా దెబ్బతీసి అయినా సరే ఎంఐఎంను సంతృప్తి పరచాలన్నది కేసీఆర్ లక్ష్యమని బండి సంజయ్ విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది మైనార్టీ వర్గం ఓట్ల కోసం కేసీఆర్ బీసీ ల కులవృత్తులపై దాడి చేస్తారా అని ఆయన అన్నారు. ఇప్పటికే వేరే వాళ్లు దూరడంతో తమ కులవృత్తుల వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని బీసీ కులాల వాళ్ళు తీవ్ర మనో వేదనలో ఉన్నారని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మూలిగే నక్కపై తాటి పండు ఎత్తేసినట్టుగా ఉందని ఆయన అన్నారు. కులవృత్తులపై ఆధారపడ్డ బీసీలు, ఎస్సీలు కేసీఆర్ చేస్తున్న ద్రోహన్ని గమనిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న రజకులకు బిజెపి అండగా ఉంటుంది. సమిష్టిగా కేసీఆర్ మత దురహంకారం పై పోరాడుదాం. కులవృత్తులను కాపాడుకుందామని బండి సంజయ్ అన్నారు.

# సెక్యులర్, సోషలిస్ట్ పదాలు ఎక్కడ??

## రాజ్యాంగం నుంచి పదాలు మిస్సింగ్..

## కాంగ్రెస్ లోక్?సభాపక్షనేత అధీర్ రంజన్ చౌదరి విమర్శలు

## మహిళా బిల్లుపైనా పార్లమెంట్‌లో వాడివేడి చర్చ

న్యూఢిల్లీ,సెప్టెంబర్20 నూతన పార్లమెంట్ భవనంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తమకు ఇచ్చిన రాజ్యాంగం కాపీలలో 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలు కనిపించడం లేదని కాంగ్రెస్ లోక్?సభాపక్షనేత అధీర్ రంజన్ చౌదరి తెలిపారు. 1976లో రాజ్యాంగ సవరణ చేసి ఈ పదాలను చేర్చినట్లు గుర్తు చేసిన అధీర్.. వాటిని తమకు ఇచ్చిన కాపీలలో ఎందుకు పొందుపర్చలేదని ప్రశ్నించారు. ఇది రాజ్యాంగాన్ని మార్చేందుకు చేస్తున్న ప్రయత్నమేనని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మాజీ అధినేత్రి సోనియా గాంధీ సైతం ఈ విషయంపై స్పందించారు. రాజ్యాంగ పీఠికలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు కనిపించడం లేదని చెప్పారు. మరోవైపు, కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ ఈ విషయంపై బీజేపీ సర్కారు లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. 'ఇదెలా జరుగుతుంది? మనసులో ఏది ఉంటే.. అదే మన చేతల్లో కనిపిస్తుంది. ఇప్పుడు రాజ్యాంగ పీఠికను మార్చేశారు. చాలా ముఖ్యమైన సోషలిస్ట్, సెక్యులర్ పదాలను కనిపించకుండా చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన స్పష్టమైన సందేశమిది. ఇది దురదృష్టకరం' అని కేసీ వేణుగోపాల్ అన్నారు. సీపీఐ నేత బినోయ్ విశ్వం సైతం ఈ రెండు పదాలను విస్మరించడంపై తీవ్రంగా స్పందించారు. వాటిని లేకుండా రాజ్యాంగ కాపీలు ఇవ్వడాన్ని తప్పుబట్టారు. ఇది నేరపూరిత చర్య అని విమర్శించారు. అయితే, ఈ విషయంపై స్పందించిన కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్.. రాజ్యాంగం అసలైన వెర్షన్? కాపీలను సభ్యులకు ఇచ్చినట్లు వివరణ ఇచ్చారు. సోషలిస్ట్, సెక్యులర్ అనే పదాలను రాజ్యాంగ సవరణ చేసి తర్వాత చేర్చారని అన్నారు. 'ఇవి (తాజాగా పంపిణీ చేసిన రాజ్యాంగం కాపీలు) అసలైన పీఠిక ఆధారంగా ఉన్నాయి. ఆ తర్వాత సవరణలు జరిగాయి' అని అన్నారు. హిళా రిజర్వేషన్ బిల్లుపై వాడివేడి చర్చ సందర్భంగా బుధవారం మహిళా ఎంపీల పేలుడు ప్రసంగాలతో కొత్త పార్లమెంట్ ప్రతిధ్వనించింది. మాజీ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్‌సీపీకి చెందిన సుప్రియా సూలే మహిళలను గౌరవించడంలో విఫలమయ్యారని ప్రభుత్వంపై విరుచుకుపడగా.. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ స్పందిస్తూ ప్రభుత్వం మహిళలను లెక్కించిందని, గౌరవించిందని ప్రకటించారు.

# ప్రేమించడం లేదని ఘాతుకం

## యువతికి పురుగుల తాగించిన ప్రబుద్ధుడు

సిర్పూర్(టీ), సెప్టెంబర్ 20 : ప్రేమను నిరాకరించిందన్న కోపం.. తనకు దక్కనిది మరెవరికీ దక్కకూడదన్న కక్షతో ఓ యువకుడు యువతిని హత్య చేసిన ఘటన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ) మండలం వెంకట్రావ్‌పేట్‌లో చోటుచేసుకుంది. సిర్పూర్(టీ) పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకట్రావ్‌పేట్‌కు చెందిన దంద్రే కమలాకర్ (28)కు పెండ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అదే గ్రామానికి చెందిన బుడే దీప (19)ను ప్రేమ పేరిట వేధిస్తున్నాడు. దీప అతడి ప్రేమ ను నిరాకరించింది. అయినా.. వినకుండా తనతోనే మాట్లాడాలని, తనతో కాకుండా ఎవరితో మాట్లాడినా చంపుతానని బెదిరించేవా డు. నిత్యం వాట్సాప్‌లలో అసభ్యకరమైన మెసేజ్‌లు పింపించేవాడు. పరువుపోతుందేమోనని దీప ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేదు.

ఈ క్ర మంలో ఈ నెల 17న సా యంత్రం కమలాకర్ దీప ఇంటికి వచ్చాడు. అప్పటికే ఆమె ఇంట్లో చిన్న పిల్లలు ఉండగా బయటికి పంపించాడు. ఇంట్లో ఉన్న పురుగుల మందును ఆమెకు బలవంతంగా తాగించి పారిపోయాడు. దీప బయటకు వచ్చి కేకలు వేయగా.. స్థానికులు ద్విచక్రవాహనంపై సిర్పూర్(టీ) దవాఖానకు తరలించారు. అనంతరం కాగజ్‌నగర్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు, అక్కడి నుంచి కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. కమలాకర్‌ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు కౌటల సీఐ సాధిక్ పాషా, సిర్పూర్(టీ) ఎస్సై దీకొండ రమేశ్ తెలిపారు.

# మహిళా కోటా కోసం నా సీటును కూడా వదులుకుంటా : మంత్రి కెటిఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 20:మహిళా రిజర్వేషన్ బిల్లును తాను పూర్తిగా స్వాగతిస్తున్నానని మంత్రి కేటీఆర్ తెలిపారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా కోటాలో తన సీటు వదులుకోవడానికి కూడా సిద్ధమేనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అంతర్జాతీయ టెక్‌పార్క్‌ను బుధవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మన జీవితాలు చాలా చిన్నవని.. తన పాత్ర తాను పోషించానని పేర్కొన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రపంచానికి వ్యాక్సిన్లు ఉత్పత్తి చేసే స్థాయికి హైదరాబాద్ మహానగరం చేరుకుందని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో 40 శాతానికి పైగా ఫార్మారంగ ఉత్పత్తులు ఇక్కడి నుంచే వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడులతో ముందుకొచ్చే కంపెనీలకు అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ లైఫ్‌సైన్సెస్ హబ్‌గా మారుతుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ చాలా అందమైన నగరమని.. ఇక్కడ టాలెంట్‌కు కొరత లేదని అన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ ఖర్చు కూడా తక్కువేనని తెలిపారు.

# ఆర్‌టిసి బస్సు బోల్తా...ఇద్దరు మృతి

యాదాద్రి భువనగిరి,సెప్టెంబర్20 అతి వేగం, అజాగ్రత్త రెండు నిండు ప్రాణాలను బలి తీసుకుంది. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. యాదాద్రి జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి బోల్తా పడటంతో ఈ పెను విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు తొర్రూరు నుంచి హైదరాబాద్‌కి ఉదయం 10 గంటలకు బయలుదేరింది. కాగా, జిల్లాలోని అడ్డగుడూర్ మండలం బొడ్డుగూడెం వద్దకు రాగానే అతి వేగంగా వచ్చిన బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడి బోల్తా కొట్టింది. దీంతో స్పాట్‌లోనే అడ్డ గూడూరు మండలం చిన్న పడిశాలకు చెందిన చుక్క యాకమ్మ అనే మహిళ, బీబీనగర్‌కు చెందిన కొండా రాములు మృతి చెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా, కొండా రాములు అడ్డగుడూర్ మండలం కోటమర్తి పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్నాడు. గాయపడ్డ వాళ్లను సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి దవాఖానకి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మహిళా బిల్లు ఇప్పుడే గుర్తుకు వచ్చిందా..?

న్యూఢిల్లీ,సెప్టెంబర్20:మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో గురువారం జరిగిన చర్చలో ఎస్‌పీ నేత డింపుల్ యాదవ్ మోదీ సర్కార్‌ను నిలదీశారు. మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడిందని ఆరోపించారు. పదేండ్లుగా ఎన్నడూ లేనిది ప్రభుత్వానికి ఇప్పుడు హఠాత్తుగా మహిళలు ఎందుకు గుర్తుకువచ్చారని ఎస్‌పీ ఎంపీ డింపుల్ యాదవ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే మోదీ సర్కార్‌కు మహిళలు గుర్తుకువచ్చారని ఎద్దేవా చేశారు. కాగా, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో జాప్యాన్ని ఎత్తిచూపుతూ మోదీ సర్కార్‌కు ఈ విషయంలో చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. 2010లో కాంగ్రెస్ తీసుకువచ్చిన మహిళా బిల్లు తక్షణ అమలుకు ఉద్దేశించినదయితే, 2023 మహిళా బిల్లు జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అనంతరం అమలుకు నోచుకుంటుందని ఇరు బిల్లులను పోల్చుతూ జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. 2010 మహిళా బిల్లు ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేసేందుకు ముందుకు తీసుకువచ్చామని వివరించారు.అయితే 2023 బిల్లును జనగణన, డీలిమిటేషన్‌కు ముడిపెడుతూ అమలులో జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళా బిల్లులో నియోజకవర్గాల పునర్విభజనను ముడిపెట్టడంతో ఈ ప్రక్రియ క్లిష్టంగా మారిందని జైరాం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే జనగణన, డీలిమిటేషన్‌ను చేపడతారా అని ఆయన విస్మయం వ్యక్తం చేశారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు ఆలస్యం చేయొద్దు

(మొదటి పేజి తరువాయి)

నేను ఒక ప్రశ్న అడగాలని అనుకుంటున్నాను. గడచిన 13 ఏళ్లుగా భారత మహిళలు తమ రాజకీయ బాధ్యతల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఈ బాధ్యతల కోసం వారు ఇంకా కొన్నాళ్లు ఆగాలి. అదే ఎన్నాళ్లు? రెండేళ్లా, నాలుగేళ్లా.. ఆరేళ్లా.. ఎనిమిదేళ్లా? చెప్పండి. భారత మహిళలతో ఇలాంటి ప్రవర్తన సరైదనదేనా? ఈ బిల్లు(నారీ శక్తి వందన్ అధినియమ్)ను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. కుల గణనను కూడా నిర్వహించి, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల్లోని మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నామని అన్నారు. అంతకుముందు.. లోక్?సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్?రామ్ మేఘవాల్? ప్రసంగించారు. ఈ బిల్లు చాలా ముఖ్యమైనదని..

ఏకగ్రీవంగా ఆమోదించాలని లోక్?సభ సభ్యులను విజ్ఞప్తి చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు మహిళల గౌరవాన్ని పెంచుతుందని అన్నారు. 'బిల్లుపై చర్చ సందర్భంగా ఎలాంటి సూచనలు వచ్చినా ప్రభుత్వం పరిశీలిస్తుంది. పార్లమెంటుతో పాటు అసెంబ్లీలోనూ మహిళలకు రిజర్వేషన్లు వర్తిస్తాయి. మహిళా రిజర్వేషన్ చట్టంతో మహిళా సాధికారత సాధ్యమవుతుంది. పదిహేనేళ్లపాటు మహిళా రిజర్వేషన్ చట్టం అమల్లో ఉంటుంది.' అని అన్నారు. మరోవైపు.. రాజకీయ లబ్ధి కోసమే మహిళా బిల్లును బీజేపీ తెచ్చిందని డీఎంకే ఎంపీ కనిమొళి విమర్శించారు. బిల్లు కోసం గతంలో ఎన్నోసార్లు ఆందోళనలు జరిగాయని.. మహిళలకు వందనాలు కాదు సమానత్వం కావాలని ఆమె అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై మాట్లాడడం పట్ల తాను సంతోషిస్తున్నానని కనిమొళి తెలిపారు.

# మహిళలకు రిజర్వేషన్లను ఇన్నాళ్లూ ఎందుకు వ్యతిరేకించారు?

ఎన్నికల్లో పురుషుల కంటే మహిళల్లో విజయం సాధించినవారి శాతం ఎక్కువ. ఇదేదే ఊరికే అన్న మాట కాదు. 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల నుంచి 2014లో జరిగిన 16వ లోక్‌సభ ఎన్నికల వరకు అందుబాటులో ఉన్న లెక్కలను గమనిస్తే, ప్రతిసారీ విజయం సాధించినవారి నిష్పత్తి పురుషుల్లో కంటే మహిళల్లోనే ఎక్కువగా ఉంది. ఇక, పార్లమెంట్ చరిత్రలోనే 17వ లోక్‌సభలో అత్యధికంగా 78 మంది మహిళా సభ్యులు ఉన్నారు. ఇది మొత్తం సభ్యులలో దాదాపు పదిహేను శాతం. రాజకీయాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయితే కొన్ని వర్గాలకు చెందిన మహిళలు మాత్రమే చట్టసభలకు వెళ్లగలుగుతున్నారు. అన్ని వర్గాల నుంచి మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండాలంటే రిజర్వేషన్ల అవసరం ఎంతైనా ఉంది. కానీ దశాబ్దాలుగా ఉమెన్ రిజర్వేషన్ బిల్లుకు ఎదురుదెబ్బ తగులుతూనే ఉంది. 1975లో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశంలో మహిళల స్థితిగతులపై నియమించిన కమిటీ (1974?1975) 'టువార్డ్స్ ఈక్వాలిటీ' పేరుతో రిపోర్ట్ ఇచ్చింది. ఈ రిపోర్ట్ స్వతంత్ర భారతదేశంలో మహిళా ఉద్యమానికి పునాది వేస్తుంది. వివక్షాపూరిత సామాజిక సాంస్కృతిక పద్ధతులు, రాజకీయ మరియు ఆర్థిక పక్రియలను ఈ నివేదిక హైలైట్ చేస్తుంది. ఇందులో మహిళలకు రిజర్వేషన్‌పై కూడా చర్చ జరిగింది. అయితే, కమిటీలోని మెజారిటీ సభ్యులు మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించారు. మహిళలు స్వశక్తితో రాజకీయాల్లో ఎదగాలని, రిజర్వేషన్ల ద్వారా కాదని వారు వాదించారు. తరువాత, రాజీవ్ గాంధీ హయాంలో పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు తీసుకురావటానికి చాలా ప్రయత్నించారు. కానీ, రాష్ట్ర అసెంబ్లీలు దానిని వ్యతిరేకించటంతో ఆ ప్రయత్నం ఫలించలేదు. రాజీవ్ హయాంలో ఇది సాధ్యం కాలేదు..కానీ పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నపుడు పంచాయతీలు, స్థానిక సంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఇక, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లను సమాజ్ వాదీ పార్టీ,



జేడీయూ, ఆర్జేడీ మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వచ్చాయి. మహిళలకు ఇస్తున్న 33 శాతం రిజర్వేషన్‌లో 33 శాతం వెనుకబడిన కులాలకు రిజర్వేషన్ ఇవ్వాలనేది ఈ పార్టీల డిమాండ్. 1996లో దేవేగౌడ నాయకత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు ప్రభుత్వానికి మద్దతిస్తున్న ములాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్ బిల్లును వ్యతిరేకించారు. జూన్ 1997లో ఈ బిల్లును ఆమోదించడానికి మళ్లీ ప్రయత్నం జరిగింది. అప్పుడు, జనతాదళ్ నేత శరద్ యాదవ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. 1998లో కొలువుదీరిన 12వ లోక్‌సభలో వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును సభలో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించింది. ఆ సమయంలో ఆర్జేడీకి చెందిన ఓ ఎంపీ వెల్‌లోకి దూసుకెళ్లి బిల్లు కాపీలను చించేశారు. 1999లో 13వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును రెండుసార్లు పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రయత్నించింది. 2003లో వాజ్‌పేయి ప్రభుత్వం మరోసారి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించింది. కానీ బిల్లు ఆమోదం పొందలేదు. 2010లో యూపీఏ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టినప్పుడు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటామని ఎస్పీ, ఆర్జేడీ బెదిరించాయి. దాంతో బిల్లుపై ఓటింగ్ వాయిదా పడింది. తరువాత అదే ఏడాది మార్చి 9 రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఓటింగ్ జరిగింది. బిల్లుకు అనుకూలంగా 186 మంది ఎంపీలు వ్యతిరేకంగా ఒక్కరు ఓటు వేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా అనేక వాదనలు ఉన్నాయి. మహిళలు ఒక కులం మాదిరిగా ఒక జాతి కాదని,అలాంటప్పుడు వారికి రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారనేది ప్రధాన వాదన. అలాగే, మహిళలకు రిజర్వేషన్ ద్వారా సీట్లు కేటాయించడం రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వ హక్కును ఉల్లంఘించడమవుతుందనేది మరికొందరి వాదన. ఆడవాళ్లకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పిస్తే ప్రతిభ ఆధారంగా పోటీ చెయ్యలేకపోవచ్చని.. రిజర్వేషన్లు ఇవ్వడం మహిళల్లో పోరాట స్ఫూర్తిని అణగదొక్కే ప్రయత్నం అనే వాదన కూడా ఉంది. ఏదేమైనా, ఎంతమంది వ్యతిరేకించినా..దశాబ్దాలుగా మహిళలు కంటున్న కల మోడీ హయాంలో సాకారమవుతోంది. ఈ బిల్లు చట్ట రూపం దాల్చితే ..అది భారత రాజకీయాల్లో సరికొత్తా అధ్యాయానికి నాంది అవుతుంది!

# సింగపూర్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు





సింగపూర్, సెప్టెంబర్20 సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పీజీపీ హాలులో ప్రతి ఏడాది మాదిరిగానే నిర్వహించిన పూజా కార్యక్రమంలో సుమారు వంద మంది బాలబాలికలు పాల్గొని భక్తిశ్రద్ధలతో బాల గణెశిశుడిని ఆరాధించారు. 21 పత్రాలతో గణపతిని పూజించారు. వినాయక చవితి విశిష్టత, తెలుగువారి సంప్రదాయాల గురించి పెద్దల నుంచి తెలుసుకున్నారు. గణపతి పూజ అనంతరం ఉత్సాహంగా లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలంలో లడ్డూను వీర గ్రూప్ దక్కించుకుంది. ఈ సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మారెడ్డి శ్రీనివాసులు
అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పూజలో పాల్గొన్న పిల్లలందరికీ ప్రత్యేకంగా మట్టితో చేసిన బాల గణపతి విగ్రహాలను అందించామని బొమ్మారెడ్డి శ్రీనివాసులు తెలిపారు. అలాగే సుమారు 800 మందికి 21 రకాల పత్రిని ఉచితంగా పంచి తృప్తి చెందామన్నారు. తెలుగు సమాజం నిర్వహించే కార్యక్రమాలకు చేయూతనిస్తూ
అందరూ అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఆకర్షణీయమైన కార్యక్రమాలు రూపొందించబోతున్నామని తెలిపారు.వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాన్ని సుమారు 500 మంది ప్రత్యక్షంగా.. 5వేల మంది ఆన్‌లైన్‌లో వీక్షించారని కార్యక్రమ నిర్వాహకులు ఆలపాటి రాఘవ వెల్లడించారు. ఈ పూజా కార్యక్రమం విజయవంతం కావడంలో ఎంతోమంది సహాయసహకారాలు అందించారని అన్నారు.
కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన కార్యవర్గ సభ్యులకు, దాతలకు, పూజలో పాల్గొన్న వారికి, స్వచ్ఛంద సేవకులకు సమాజం కార్యదర్శి అనిల్ కుమార్ పోలిశెట్టి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 7 ఏళ్లుగా కాగితాలకే పరిమితమైన మహిళా బిల్లు



సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న బిల్లుల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఒకటి. గత 27 ఏళ్లుగా ఈ బిల్లు పెండింగ్‌లో ఉంది. మొదట దీనిని 1996లో పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు. ఆ బిల్లును రూపొందించినప్పుడు గీతా ముఖర్జీ నాయకత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏడు సూచనలు చేసింది. ఆ తర్వాత 1998, 1999తో పాటు 2008, 2010లో పార్లమెంట్‌లోకి వచ్చింది కానీ చట్టంగా మారలేదు. 1996లో జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేసిన ఏడు సూచనల్లో ఐదింటిని 2008 బిల్లులో చేర్చారు. వీటితో పాటు ఆంగ్లో ఇండియన్లకు 15 ఏళ్ల పాటు రిజర్వేషన్, సబ్ రిజర్వేషన్ కల్పించాలనే ప్రతిపాదన కూడా ఉంది. 1996 సెప్టెంబర్ 12న దేవేగౌడ ప్రభుత్వం తొలిసారిగా మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టింది. కానీ అది ఆమోదం పొందలేదు. ఈ బిల్లును 81వ రాజ్యాంగ సవరణ బిల్లుగా ప్రవేశపెట్టారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లు ప్రతిపాదించింది. ఈ 33 శాతం రిజర్వేషన్‌లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు ఉప-రిజర్వేషన్లు కల్పించే నిబంధన ఉంది. కానీ ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించలేదు. ప్రతీ లోక్‌సభ ఎన్నికల తర్వాత రిజర్వ్‌డ్ స్థానాలను మార్చాలని బిల్లులో ప్రతిపాదించారు. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాలకు రొటేషన్ ద్వారా రిజర్వ్‌డ్ సీట్లను కేటాయించవచ్చని సూచించారు. ఈ సవరణ చట్టం అమలులోకి వచ్చిన 15 ఏళ్ల తర్వాత మహిళలకు సీట్ల రిజర్వేషన్ ముగుస్తుంది.
అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం 1998లో మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే, ఎన్డీయే కూటమికి మద్దతిస్తున్న కొన్ని పార్టీలు బిల్లుని వ్యతిరేకించాయి. దీంతో బిల్లు ఆమోదం పొందలేకపోయింది. వాజ్‌పేయి ప్రభుత్వం 1999, 2002లతో పాటు 2003-2004లో కూడా మహిళా రిజర్వేషన్ బిల్లుని ఆమోదించడానికి ప్రయత్నించింది. కానీ, అవేవీ సఫలం కాలేదు. 2004లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి అయ్యారు. యూపీఏ ప్రభుత్వం ఈ బిల్లును 2008లో 108వ రాజ్యాంగ సవరణ బిల్లుగా రాజ్యసభలో ప్రవేశపెట్టింది. మార్చి 9, 2010న రాజ్యసభ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు బీజేపీ, వామపక్షాలు, జేడీయూ మద్దతు తెలిపాయి. యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టలేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుని సమాజ్‌వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్ వ్యతిరేకించాయి. ఈ రెండు పార్టీలు యూపీఏలో భాగం కావడంతో లోక్‌సభలో బిల్లును ప్రవేశపెడితే తమ ప్రభుత్వం ప్రమాదంలో పడుతుందని కాంగ్రెస్ భయపడింది. 2008లో బిల్లుని స్టాండిగ్ కమిటీ ఆన్ లా అండ్ జస్టిస్ పరిశీలనకు పంపారు. అయితే ఈ సంఘంలో ఇద్దరు సభ్యులు వీరేంద్ర భాటియా, శైలేంద్ర కుమార్ సమాజ్ వాదీ పార్టీ నాయకులే. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాకున్నప్పటికీ బిల్లును రూపొందించిన తీరుతో వారు ఏకీభవించలేదు. పార్టీలు అభ్యర్థుల ఎంపికలో 20 శాతం మహిళలకు టిక్కెట్లు ఇవ్వాలని, మహిళా రిజర్వేషన్ 20 శాతం దాటకూడదని వాళ్లిద్దరూ సిఫార్సు చేశారు. 2014లో లోక్‌సభ రద్దయిన తర్వాత ఈ బిల్లు ఆటోమేటిక్‌గా రద్దయింది. కానీ రాజ్యసభ శాశ్వత సభ కావడంతో అది ఇప్పటికీ సజీవంగానే ఉంది. అయితే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లుని చట్టంగా చేయాలంటే బిల్లుని మళ్లీ లోక్‌సభలో ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. లోక్‌సభ ఆమోదం పొందితే రాష్ట్రపతి సంతకంతో అది చట్టంగా మారుతుంది.

# తిరుమలలో చిక్కిన మరో చిరుత



తిరుపతి,సెప్టెంబర్ 20 తిరుమలలో మరో చిరుత చిక్కింది. అలిపిరి కాలిబాట మార్గంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన బోనులో బుధవారం తెల్లవారుజామున చిరుత చిక్కింది. వారం రోజులుగా చిరుత సంచారంపై నిఘా పెట్టిన అధికారులు పలు ప్రాంతాల్లో బోనులు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే బుధవారం తెల్లవారుజామున చిరుత బోనులో పడింది. దీంతో ఇప్పటివరకు ఆరు చిరుతలను బంధించినట్లు అధికారులు వెల్లడించారు. చిన్నారి లక్షితపై దాడి చేసిన ప్రాంతంలోనే తాజాగా చిరుత దొరకడం గమనార్హం. పట్టుబడ్డ చిరుతను జూపార్క్‌కు తరలించేందుకు అటవీశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# జేఈఈ, నీట్ పరీక్షల షెడ్యూల్ విడుదల..

## - 2024 క్యాలెండర్ ప్రకటించిన ఎన్టీఏ




హైదరాబాద్, సెప్టెంబర్ 20 : విద్యాసంవత్సరానికి సంబంధించి పలు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల క్యాలెండర్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల
చేసింది. జేఈఈ మెయిన్, నీట్, సీయూఈటీ, నెట్ వంటి పరీక్షల తేదీలను వెల్లడించింది. జేఈఈ మెయిన్‌ను ఏటా రెండుసార్లు నిర్వహించనుండగా,
మెయిన్-1 సెషన్‌ను జనవరి, ఫిబ్రవరి మాసాల్లో, మెయిన్ -2 సెషన్‌ను ఏప్రిల్‌లో నిర్వహిస్తామని ఎన్టీఏ తెలిపింది. కాగా, ÷ూష్ట్రంలో ఎంసెట్‌ను మార్చి, ఏప్రిల్ మాసాల్లో నిర్వహించే అవకాశాలున్నాయి. మార్చిలో ఇంటర్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్‌లో జేఈఈ మెయిన్ -2పరీక్షలున్నాయి. ఈ రెండు పరీక్షల మధ్య నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించే యోచనలో అధికారులు ఉన్నారు.

# తమిళ నటుడిపై కేసు నమోదు



చెన్నై,సెప్టెంబర్ 30 ఇంజినీర్‌ను బెదిరిండానే ఆరోపణలపై ప్రముఖ తమిళ నటుడు బాబీ సింహా సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కొడైకెనాల్ విల్‌పట్టి పంచాయతీలోని పేత్తుపారైలో నటుడు బాబీ సింహా కొత్తగా ఇల్లు నిర్మిస్తున్నారు. అనుమతి ఇచ్చినదానికంటే ఎక్కువ స్థలంలో నిర్మిస్తున్నారని ఆయనపై, అదే ప్రాంతంలో ఇల్లు నిర్మిస్తున్న ప్రకాశ్‌రాజ్‌పై స్థానికులు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా బాబీ సింహాకు, కాంట్రాక్టర్ జమీర్‌కు గొడవలు జరగడంతో పనులు మధ్యలో ఆగిపోయాయి. జమీర్‌కు బాబీ సింహా డబ్బులు ఇవ్వలేదని సమాచారం. దీంతో జమీర్ బంధువు ఇంజినీర్ అయిన హుస్సేన్ కొడైకెనాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. షణ్ముగనూర్‌లోని తన గెస్ట్‌హౌస్‌కు గత నెల 20న నటుడు బాబీసింహా, కేజీఎఫ్ సినిమాలో నటించిన రామచంద్రన్‌రాజ్, మరో ఇద్దరు వచ్చి ఇల్లు నిర్మాణ విషయంలో తలదూర్చకూడదని బెదిరించినట్లు తెలిపారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో నటుడు బాబీసింహా, రామచంద్రన్‌రాజ్ సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అధిక రక్తపోటుపై రిపోర్టు ఇచ్చిన డబ్ల్యూహెచ్‌వో



న్యూఢిల్లీ, సెప్టెంబర్20 ప్రపంచవ్యాప్తంగా హైబీపీతో బాధపడుతన్న వారి గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజాగా ఓ రిపోర్టును రిలీజ్ చేసింది. హైబీపీతో బాధపడుతున్న ప్రతి అయిదుగురిలో నలుగురు సరైన చికిత్సను పొందడం లేదని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. అయితే ఆయా దేశాలు బీపీ గురించి చైతన్యాన్ని కలిగిస్తే, 2023 నుంచి 2050 సంవత్సరం లోపు సుమారు 7.6 కోట్ల మందిని బ్రతికించుకోవచ్చు అని పేర్కొన్నది. ఇండియాలో ఎక్కువ శాతం మరణాలకు హై బీపీనే ముఖ్య కారణమని రిపోర్టులో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు వయోజనుల్లో.. ఒకరికి హైపర్‌టెన్షన్ సోకుతుందని రిపోర్టులో పేర్కొన్నారు. హైబీపీ వల్ల స్ట్రోక్, హార్ట్ అటాక్, హృద్రోగ సమస్యలు, కిడ్నీ డ్యామేజ్ లాంటి సమస్యలు ఉత్పన్నం కానున్నాయి. 140/90 ఎఎఐస్త్ర లేదా అంతకన్నా ఎక్కువ స్థాయిలో బీపీ ఉన్న వ్యక్తులు 1990 నుంచి 2019 వరకు రెండింతలు పెరిగినట్లు రిపోర్టులో వెల్లడించారు. ఈ సంఖ్య 65 కోట్ల నుంచి 103 కోట్లకు చేరుకున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా బీపీతో ఉన్న సగం మందికి తమ ప్రస్తుత పరిస్థితి తెలియదన్నారు. వృద్ధాప్యం, జన్యు సమస్యలు ఉన్నవారిలో మరింత అధిక రక్తపోటు ఉంటుంది. బలవర్ధకమైన ఆహారం తీసుకుని, పొగాకును మానేస్తే రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. యాక్టివ్‌గా ఉండడం వల్ల కూడా బీపీ తగ్గుతుంది. గుండెపోటు వల్ల ప్రతి గంటకు వెయ్యి మంది మరణిస్తున్నారని డాక్టర్ టామ్ ఫ్రైడెన్ తెలిపారు.

# సంపాదకీయం

## కొత్త పార్లమెంట్ చారిత్రక నిర్ణయాలకు వేదిక కావాలి!

కొత్త పార్లమెంట్ చారిత్రాత్మక నిర్ణయాలకు వేదిక కావాలి. రాజకీయాలకు దూరంగా దేశహితం కోసం తీసుకునే నిర్ణయాలు చారిత్రాత్మకం కావాలి. మహిళా బిల్లు కావచ్చు...జమిలి ఎన్నికలపై చర్చ కావచ్చు..మనదేశాన్ని భారత్‌గా గుర్తించే నిర్ణయం కావచ్చు.. హుందాగా సాగాలి. మనమంతా కొత్త భారత్ వైపు అడుగుల వేస్తున్నామని గుర్తించాలి. విషయమేదైనా చర్చ హుందాగా చూడాలి. కొత్త పార్లమెంట్ ప్రతిష్టను నిలపాలి. మధ్యయుగాల నాటి రాచరిక వ్యవస్థను వదిలించుకొని, ఆధునిక యుగ విధానమైన ప్రజాస్వామ్యాన్ని పలు దేశాలు అమలుచేసుకుటున్నాయి. కానీ నేటికీ కొన్ని దేశాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలు రాచరిక వ్యవస్థలకు నకళ్లుగా మిగిలిపోయి విమర్శల పాలవుతున్నాయి. ముఖ్యంగా వలస దేశాల నుంచి దాస్య విముక్తం అయిన భారత దేశం వంటి మూడవ ప్రపంచ దేశాలు పేరుకు ప్రజాస్వామ్యాలైనా ఆధునిక చట్టాల అమలు విషయంలో యూరోప్ దేశాల కంటే చాలా వెనుకబడి ఉన్నాయి. దేశ చట్టాల కంటే వ్యక్తులు, నాయకులు సర్వోన్నతులం, అధికులం అనుకునే అహంకార ధోరణులకు ఇక్కడి వ్యక్తులు దూరం కాలేకపోతున్నారు. ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలే ఎన్నుకునే ప్రభుత్వ



విధానమైన ప్రజాస్వామ్యం బలపడాలి. ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం, వారి సంరక్షణ కోసం పని చేస్తున్నాయా అన్నది ఆలోచించాలి. ఎన్నికల పక్రియలో విజయం సాధించిన పార్టీ, నాయకులు, ప్రజా సంక్షేమం కన్నా వారి పార్టీని అధికారంలో నిలబెట్టుకోవడానికే పూర్తి పదవీకాలం సరిపోతున్నది. దీన్నిబట్టి చూస్తే పాలకులు ప్రజా సంరక్షణకు మించి తమ పార్టీ సంరక్షకులుగా ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ డబ్బు, శ్రమను దుర్వినియోగం చేస్తున్నారు. ఈ క్రమంలో మనం సమస్య ఏదైనా చర్చించాలి. ప్రజలకు మేలు చేస్తున్నామా లేదా అన్నది ఆలోచించాలి. సద్దుమణిగిందని అనుకున్నప్పుడల్లా జమిలి వివాదం మళ్లీ మళ్లీ రాజుకోవటం జరుగుతోంది. ఇందులోని మంచిచెడులను చర్చించాలి. వ్యవహారం ఎలా ఉన్నా .. విషయం ఏదైనా చర్చల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందా లేదా అన్నది ముఖ్యం. ఇకపోతే జమిలిపై మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పార్లమెంటుకూ, అసెంబ్లీ లకూ ఏకకాలంలో ఎన్నికలు జరగాలనీ, అందువల్ల ఎంతో ప్రజాధనం ఆదా అవుతుందనీ ఆ విధానాన్ని మోడీ తదితరులంతా సమర్థిస్తున్నారు. అంతేకాదు,తరచు ఎన్నికలవల్ల అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతున్నది. ఇప్పటివరకు ఓటర్లను ప్రలోభపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందటానికి ఉద్దేశించే పథకాలను మాత్రం అనుసరిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ప్రకటించకుండా ఆపుతున్నారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' అన్న నినాదం కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచీ వినిపిస్తోంది. అంతక్రితం 2003లో అప్పటి ప్రధాని వాజ్‌పేయి ఈ విషయంలో కొంత ప్రయత్నం చేశారు. అప్పటి కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీతో ఆయన చర్చించారు. కానీ ఎందుకనో తదుపరి చర్యలేమీ లేవు. జస్టిస్ బీపీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలోని లా కమిషన్ సమర్పించిన 170వ నివేదిక సైతం చట్టసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇంకా వెనక్కు వెళ్తే 1983లో కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఈమాటే చెప్పింది. అయితే రాజ్యాంగ సవరణ, ప్రజాప్రాతినిధ్య చట్టం సవరణ, చట్టసభల నియమ నిబంధనల సవరణ వగైరాలు చేయకుండా జమిలి ఎన్నికలు సాధ్యంకాదని 2018లో జస్టిస్ బీఎస్ చౌహాన్ నేతృత్వంలోని లా కమిషన్ తన ముసాయిదా నివేదికలో అభిప్రాయపడింది. ఒక ఏడాది వేర్వేరు నెలల్లో ఎన్నికలు జరిగే రాష్ట్రాలన్నిటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించటం ఉత్తమమని సూచించింది. అలాగని జమిలి జరగేలదని కాదు. దేశంలో జమిలి ఎన్నికలు 1952 నుంచి 1967 వరకూ జరిగాయి. కానీ దానికి తూట్లు పొడిచింది కేంద్రంలోని పాలకులే.

అప్పటి నెహ్రూ సర్కారు 1959 జూలైలో ఈఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వంలోని తొలి కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని 356వ అధికరణ ప్రయోగించి బర్తరఫ్ చేసింది. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని చక్కదిద్దేవరకూ ఆ అధికరణ దశాబ్దాలపాటు దుర్వినియోగం చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించే ధోరణి వెర్రితలలు వేసి ప్రభుత్వాలు కుప్పకూ లాయి. అసెంబ్లీలు రద్దయ్యాయి. ఈ కారణాలన్నిటివల్లా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలది తలోదారీ అయింది. పాలక పార్టీలను చీల్చటం, చీలికవర్గంతో కొత్త ప్రభుత్వాలను ప్రతిష్టించటం రివాజైంది. ఇలాంటివన్నీ కొత్త పార్లమెంటులో చర్చ సందర్భంగా చర్చించాలి. తరచూ ఎన్నికల వల్ల ఖజానాకు తడిసిమోపెడు ఖర్చు అవుతున్నదన్నది వాస్తవం. దీనికితోడు రాజమార్గాల్లో, దొంగదారుల్లో ఎన్నికల జాతరకు వచ్చిపడే వేల కోట్ల రూపాయలు ద్రవ్యోల్బణాన్ని పెంచుతున్నాయి. ఉదాహరణకు 2009 సార్వత్రిక ఎన్నికలకు ఖజానాకు రూ.1,115 కోట్లు ఖర్చు యితే, 2014 నాటికి ఇది రూ.3,870 కోట్లకు పడగలెత్తింది. ఇదంతా సర్కారుకయ్యే వ్యయం. పార్టీలూ, అభ్యర్థులూ చేసే ఖర్చు ఇందుకు ఎన్నో రెట్లు ఎక్కువుంటుంది. ఈ సమస్యలకు జమిలి ఎన్నికలే పరిష్కార మయితే చర్చించాలి.

# దశాబ్ద కాలంలో అభివృద్ధిని చూపిన దార్శనికుడు

## దేశంలో తెలంగాణ తలెత్తుకునేలా చేసిన ఘనత కెసిఆర్‌ది - కాంగ్రెస్ బిజెపిలను నమ్మితే అధోగతే: మంత్రి వేముల



నిజమాబాద్,సెప్టెంబర్20(ఆర్ఎన్ఎ): నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించిన తెలంగాణను అభివృద్ధి చేసి చూపిన ఘనత సిఎం కెసిఆర్‌దని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశంలో తెలంగాణ తలెత్తుకునేలా చేసిన ఘనత కూడా కెసిఆర్‌దని అన్నారు. దశాబ్ద కాలంలో శతాబ్ద కాలపు అభివృద్ధిని సంక్షేమ ఫలాలను అందించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అన్నారు. ప్రాణాలకు తెగించి ఉద్యమం ముందు వరుసలో ఉండి నడిపించడమే కాదు, ఉద్యమ అనంతరం కూడా విజయ చేసి, రాష్ట్ర రథసారథి కెసిఆర్ అన్నారు. గతం ఎంతో వైభవం కాదు, ప్రస్తుతం ఎంతో ఉన్నతమైనదిగా ఆచరించి చూపిన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు మన సిఎం కెసిఆర్ అన్నారు. కుంభకోణాలకు పాల్పడిన కాంగ్రెస్ నేతలు డబ్బులు బాగా సంపాదించి, వాటితో ఓట్లు కొనాలనుకుంటున్నారని మంత్రి ఆరోపించారు. డబ్బులిస్తే తీసుకోవాలని ఓటు మాత్రం కారు గుర్తుకే వేయాలని ఓటర్లకు సూచించారు. కాంగ్రెస్ బిజెపిలకు మోసం చేయడమే తెలుసని అన్నారు. మోదీ ప్రభుత్వం, భాజపా తొమ్మిదేళ్లుగా ప్రజల్ని మోసగిస్తూనే ఉన్నాయి. మోదీ భ్రమల నుంచి ప్రజలు బయటపడుతున్నారు. సీఎం ఎవరవుతారో గ్యారంటీలేని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల ప్రకటించింది. కాంగ్రెస్ వస్తే కటిక చీకట్లు, తాగునీటి ఇక్కట్లు, ఎరువులు, విత్తనాల కోసం కష్టాలు గ్యారంటీ. కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం..తప్పదన్నారు. పేదలను మభ్య పెట్టి ఓట్లు దండుకోవాలన్న ఆలోచన తప్ప కాంగ్రెస్‌కు రాష్ట్ర అభివృద్ధిపై ఆలోచనేదన్నారు. కట్టు కథలు చెప్పే కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి మోసపోవద్దు..నలభై ఏండ్ల వారి పాలనలో ప్రజలకు చేసిందేమిలేదు' అని మంత్రి మండిపడ్డారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారని చెప్పారు. అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా రైతుబంధు, 24 గంటల ఫ్రీ కరెంట్ లాంటి స్కీంలను తెచ్చారన్నారు. సంక్షేమ ఫలాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ గాలివీస్తున్నదని..మళ్లీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అబద్ధాలు చెబుతున్న ప్రతిపక్షాలకు పుట్టగతులు ఉండవని ధ్వజమెత్తారు. సాగుకు మూడు గంటల కరెంట్ చాలంటున్న రేవంత్‌రెడ్డి.. ముక్కిపోయిన కాంగ్రెస్‌ను పట్టుకుని అధికారం కోసం ఆరాట పడుతున్నడు. కానీ, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి కోసం మేం పోరాటం చేస్తున్నాం' అని వ్యాఖ్యానించారు. మాయ మాటలు చెప్పి అన్ని వర్గాలను మోసం చేస్తూ 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరో అవకాశం ఇవ్వాలని వస్తున్నారని, అలాంటి వారికి అవకాశం ఇస్తే మరో 50 ఏండ్లు వెనకకు పోవాల్సి వస్తుందన్నారు. 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేరాఫ్ తెలంగాణ రాష్ట్రం అనే విధంగా సీఎం కేసీఆర్ తయారు చేశారని గుర్తు చేశారు. కండ్లు లేని కాంగ్రెస్, సోయి లేని బీజేపీ నాయకులకు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనబడటం లేదని విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, బీజేపీకి క్యాడర్, పోటీ చేసే క్యాండిడేట్ లేరని ఎద్దేవా చేశారు. కొందరు నాయకులు ఉద్యోగాల కోసం యువతను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. అన్ని వేళల అందుబాటులో ఉండే, కుటుంబ సభ్యునిగా ఉన్న తనను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పునరుద్ఘాటించారు. కొందరు నాయకులు ఉద్యోగాల కోసం యువతను రెచ్చగొడుతున్నారు. వారి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు 2 లక్షల 20 వేల ఉద్యోగాలు ఇచ్చింది. కేటీఆర్ నాయకత్వంలో ప్రపంచంలోని ప్రముఖ కంపనీలను తీసుకు వచ్చి ఐటీ హబ్ తెలంగాణను మార్చి 18 లక్షల ఉద్యోగాలు కల్పించారని అన్నారు. మీకు అన్ని వేళల అందుబాటులో ఉండే మీ కుటుంబ సభ్యున్ని ఏనాడు మంత్రిగా కాకుండా సాధరణ వ్యక్తిగా ఉంటూ మీకు సేవలు అందించాను, 'మరో సారీ ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తూ, మిమ్ములను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటా'నని పునరుద్ఘాటించారు.

# తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న గ్రాఫ్

## తెలంగాణలోనూ మళ్లీ టిడిపికి ఆదరణ

హైదరాబాద్,సెప్టెంబర్2 తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌తో టిడిపికి మరింత ప్రజాదరణ పెరుగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా సానుభూతి పెరుగుతోంది. చంద్రబాబుకు మద్దతుగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాలు, ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు కూడా నిరసనలు చేపడుతున్నారు. రాజకీయంగా ఇది బాగా కలసి వచ్చే అంశంగా ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా తెలంగాణలో సానుభూతిపరులు ఇప్పటికీ ఉన్నారు. వీరంతా రేపటి ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది. చంద్రబాబు ఎంత దార్శనికతతో ఉంటారో ఎలా కష్టపడతారో ఆ పోస్టులో వివరించారు. హైదరాబాద్ ఐటీ అభివృద్ధి చెందుతున్న సమయంలో ఓ ఆఫీసును హైదరాబాద్‌లో ప్రారంభింపచేయడానికి చంద్రబాబు ఎలా కష్టపడ్డారో పేర్కొన్నారు. ఇలాంటి నేతలు దేశానికి ఎంతో అవసరమన్నారు. అటు చంద్రబాబుతో నేరుగా పరిచయడం ఉన్న పలువురు పారిశ్రామికవేత్తలు టీడీపీ అధినేత పనితీరును సోషల్ మిడియా ద్వారా పంచుకుంటున్నారు. చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా దేశానికి ఎలాంటి చెడ్డ పేరు వస్తుందో వీరి స్పందన ద్వారా తెలుస్తోం దంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు.

స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తమ అభిమాన నేతకు సంఘీభావం తెలుపుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. విదేశాల్లో పని చేస్తున్న తెలుగు ప్రజల్లో చాలా మంది ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారంటే.. చంద్రబాబు ఐటీ రంగానికి ఇచ్చిన ప్రాధాన్యమే కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాల్లోని ఎన్నారై టీడీపీ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో తెలుగువారు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏపీ ప్రభుత్వ తీరును ఖండిస్తున్నారు. అమెరికాలోని డాలస్, కనెక్టికట్, వాషింగ్టన్ డీసీతో పాటు బెల్జియం

, ఆస్ట్రేలియా, మలేషియా, దక్షిణాఫ్రికా, టాంజానియా దేశాల్లోని టీడీపీ ఎన్నారై శాఖల సభ్యులు, అభిమానులు చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించారు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రజల్లోకి వెళ్తున్న మాజీ సీఎం చంద్రబాబుకు వస్తున్న మద్దతును చూసి సీఎం జగన్ బెంబేలెత్తిపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. అందుకే ఆయన్ను కుట్రపూరితంగా అరెస్టు చేశారని విమర్శించారు. దుబాయ్‌లో కూడా ఎన్నారైలు చంద్రబాబుకు మద్దతుగా కదం తొక్కారు. టీడీపీ ఎన్నారై శాఖ ఆధ్వర్యంలో పార్టీ అధినేతకు మద్దతుగా నిరసన దీక్ష నిర్వహించారు.

## మహిళాబిల్లుతో మోసం

### జనగణన చేయకుండా బిల్లు పెడితే ఎలా

హైదరాబాద్,సెప్టెంబర్20 హామీల అమలుకు కాంగ్రెస్ ప్రజలకిచ్చిన గ్యారంటీలతో అటు బిఆర్ఎస్,బిజెపిలు కకావికలం అవుతున్నాయని కాంగ్రెస్ నేత షబ్బీ÷- అలీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అన్న నోళ్లే ఇప్పుడు విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ అమలు విషయంలో ప్రధాని మోదీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో పాసైనా అమలు చేయడానికి జనగణన అవసరం. ఈ విషయం తెలిసి కూడా జనగణన చేపట్టకుండా బిల్లు పేరుతో కొత్త నాటకానికి మోదీ తెర లేపారని విమర్శించారు. దకర్నాటకలో ఏం చెప్పామో..ఏం చేస్తున్నామో వెళ్లి తెలుసుకోవాలన్నారు. తాము ఏం చేస్తామో చెబుతూ ప్రజల్లోకి వెళతామని.. తెలిపారు. భారాస, భాజపా, ఎంఐఎం అంతా ఒక్కటేనని ఆరోపించారు.

వీరంతా ఒక్క తాను ముక్కలన్నారు. రైతుల పాలిట గుడిబండగా మారిన ధరణిని రద్దు చేసి తీరతామని.. అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్ చూసి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, అర్హులకు పోడు భూముల పట్టాలు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేసి చూపించిందన్నారు. నల్లధనం వెలికితీసి ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, మూడెకరాలు ఇస్తామంటూ ఇక్కడ కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు.

ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీని గౌరవంగా స్వాగతించి ఉంటే భారాసకి రాజకీయ విజ్ఞత ఉన్నట్టు అనిపించేదన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని భాజపాకు తాకట్టు పెట్టిన కెసిఆర్‌ను ప్రజలు పాతాళానికి తొక్కడం ఖాయమన్నారు.

మరోవైపు తెలంగాణ త్యాగాల విలువ, పోరాట స్ఫూర్తిని కించపరిచేలా ప్రధాని మోదీ మాట్లాడటం ఘోరమని ధ్వజమెత్తారు. రాష్ట్రం ఏర్పాటు చేసిన పార్టీగా తెలంగాణ గుండె చప్పుడు తెలుసు కాబట్టే రాహుల్‌గాంధీ.. మోదీ వ్యాఖ్యలను తిప్పికొట్టారని చెప్పారు.

# కెనాల్‌లోకి దూసుకెళ్లిన బస్సు..

## ఎనిమిది మృత్యువాత..!



చండీగఢ్,సెప్టెంబర్ 19 పంజాబ్‌లో ఓ ప్రైవేటు బస్సు కెనాల్‌లో పడిపోయింది. ఈ ఘటనలో ఎనిమిది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన రాష్ట్రంలోని ముక్త్‌సర్‌లో చోటు చేసుకున్నది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనలో ఎనిమిది మంది సంఘటనా స్థలంలోనే మృతి చెందగా.. మరో మంది గాయాలకు గురవగా.. 40 మంది ప్రాణాలతో బయటప డ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 నుంచి 65 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఝూబెల్‌వాలి శివారులోని సిర్హింద్ కెనాల్‌లో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సు ముక్సర్ నుంచి కొట్కాపురా వైపు వెళ్తోంది. అయితే, ప్రమాద సమయంలో అతివేగంతో వెళ్తున్నట్లు పలువురు తెలిపారు. కాల్వ ఒడ్డున ఏర్పాటు చేసిన ఐరన్ గ్రిల్ విరిగి ఢీకొట్టిన బస్సు ఆ తర్వాత కాలువలో పడిపోయింది. ఘటనపై పంజాబ్ ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఘటన బాధాకరమని, ప్రస్తుతం సంఘటనా స్థలంలోనే అధికారులు ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారన్నారు.

## సుఖదుఃఖాలమయం మన జీవితం

తిరుమల,సెప్టెంబర్2 మానవజీవితం సుఖదుఃఖాలకు ఆలవాలం. సుఖం కలిగినప్పుడు ఆనం దించడం, దుఃఖం కలిగినప్పుడు చింతించడం సహజం. మనిషికి సుఖాలు ఎంత ధైర్యాన్ని కలిగిస్తాయో, దుఃఖాలు అంతటి నిరాశను మిగిలిస్తాయి. మానవుడికి దుఃఖాలు దైవికంగాను, భౌతికంగాను, మానసికంగాను, స్వయం కృతంగానూ కలుగుతాయి.సుఖాలలో ఇష్టదైవాలు, ఆత్మీయులు గుర్తుకు రాకపోవడం మానవనైజం. దుఃఖాలు కలిగినప్పుడు మాత్రం మనిషి ఇష్టదైవాలను ప్రార్థిస్తాడు. ఆత్మీయుల అండదండలను కోరతాడు. మానవుడి ఈ ప్రవృత్తిని అనాదిగా కవులు గ్రహించి, తాము రచించే స్తోత్రాల్లో మానవుల దుఃఖార్తిని ప్రతిబింబించే విధంగా

ఎన్నో వర్ణనలు చేశారు

.ఈ భూమిపై మానవుడు బతికినంతకాలం మాయా సంసార బంధాల్లో చిక్కుకొని, సకల పాపాలూ చేయడానికి వెనకాడడని, చివరకు మృత్యువు సమీపించే సమయంలో జ్ఞానోదయం కలిగి, చేసిన తప్పులకు చెంపలు వాయించు కుంటాడని నరసింహ శతకకర్త అంటాడు.

పుణ్యకా లమంతా చెడుపనులు చేసి, చేతులు కాలాక ఆకులు పట్టుకొన్నట్లు అంత్యకాలంలో మేల్కొంటే లాభం ఏమిటని ప్రశ్నిస్తాడు. అలాంటి దీనస్థితి నుంచి రక్షించమని వేడుకుంటాడు.

## పార్లమెంట్ క్యాంటీన్‌లో ఏమేమి దొరుకుతాయి? ధరలు ఎంత?



నూతన పార్లమెంట్ భవనంలో ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఇకపై ఇక్కడే పార్లమెంట్ కార్యకలాపాలన్నీ కొనసాగనున్నాయి. అయితే పార్లమెంటు గురించి మాట్లాడినప్పుడల్లా అక్కడి క్యాంటీన్ గురించిన ప్రస్తావన వస్తుంది. పార్లమెంటు క్యాంటీన్‌లో అతి చౌక ధరలకు లభించే ఆహార పదార్థాల గురించి సోషల్ మీడియాలో చర్చ సాగుతుంటుంది. పార్లమెంటు క్యాంటీన్‌లో ఏ ఆహారం ఎంత ధరకు దొరుకుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. 2021వ సంవత్సరంలో పార్లమెంట్ క్యాంటీన్ రేట్ లిస్ట్‌లో మార్పులు చేశారు. ఇండియా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 2021లో క్యాంటీన్ రేట్లను సవరించింది. దీంతో పలు ఆహార పదార్థాల రేట్లు పెరిగాయి. ఉదాహరణకు గతంలో చపాతీ రేటు రూ.2 ఉండగా, తర్వాత దానిని రూ.3కి పెంచారు. అలాగే చికెన్, మటన్ వంటకాల రేట్లు కూడా పెంచారు. పార్లమెంట్ క్యాంటీన్‌లో ఆహార పదార్థాల ధరలు ఇలా ఉన్నాయి.

# గత టీడిపి హయాంలో జరిగిన పనులు మేమే చేశామని ముఖ్యమంత్రి తో ప్రారంభించడం సిగ్గుచేటు బుగ్గన

## డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి



డోన్ పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకర్ల సమావేశంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా కే.ఈ.కృష్ణమూర్తి ఉన్నప్పుడు డోన్ నియోజకవర్గంలో సాగునీటికి గాని, తాగునీటికి గాని లేక, వర్షాధారం మీద ఆధారపడి రైతులు విలవిల లాడుతున్నారని 68 చెరువుల నీటితో నింపే కార్యక్రమం చేపట్టారని జీవో నెంబర్ 196, 2018లో మంజూరు చేసి 29.08.2018 భూమి పూజ చేసిన విషయం అందరికి తెలిసిందే, బుగ్గన కు కూడా తెలిసిన విషయమేనని అన్నారు. సివిల్ వర్క్స్ 148 కోట్లు, భూసేకరణ కు 20కోట్లు, విద్యుత్ కు 40కోట్లు మీగతా పనులకు 16.30కోట్లు, ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకువచ్చి 70% పనులను పూర్తి చేసింది కె.ఈ.కృష్ణమూర్తి అని అన్నారు. పనులన్నీ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేఈ కృష్ణమూర్తి పనులను చేస్తే మీరే పూర్తి చేశారని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ని పిలుచుకోవచ్చి చెప్పుకోవడం ప్రారంభించడం సిగ్గుచేటని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో ఏ చెరువుకు నీటితో నింపావో చెప్పాలని అన్నారు.కేవలం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ముఖ్యమంత్రి దగ్గర మెప్పు పొందడానికి మంగళవారం సభలో ఆ ఊరికి రోడ్డు వేశాను, ఈ ఊరికి రోడ్డు వేశానని చెప్పుకోవడం జరిగిందని, గత పాలకులు రోడ్లే వేయనట్టు, మనం ఎప్పుడూ రోడ్లమీద తిరగనట్లు బుగ్గన చెప్పడం జరిగిందని అన్నారు. అదేవిధంగా నారా చంద్రబాబునాయుడు కి లోకేష్ బాబు గారికి ప్రజాదారణ లేదని బుగ్గన చెప్పడం జరిగిందని, చంద్రబాబు నాయుడు జలదుర్గం గ్రామానికి కి వచ్చినప్పుడు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కూడా ఆడవాళ్లు ,ప్రజలు ఉండి సభ పూర్తి అయిన తర్వాత వెళ్లిపోయిన్నా విషయం బుగ్గన తెలియదా? అన్నారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడుకి ,లోకేష్కి ప్రజాదారణ ఉందనే, ఓటమి భయంతో అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా మంగళవారం ముఖ్యమంత్రి సభలో బుగ్గన మాట్లాడుతూ, డోన్ నియోజకవర్గంను మోడల్ నియోజకవర్గంగా చేశానని చెప్పుకున్నారని... బుగ్గన డోన్ నియోజకవర్గం ను మోడల్ గా చేసింది గంజాయికా?లిక్కర్ కా? మట్కా కా? భూమాఫియా కా? ఏ విషయంలో మోడల్ గా చేసింది చెప్పాలనీ ప్రశ్నించారు . డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని అడ్వర్టైజ్మెంట్లు

వేసుకోవడం సిగ్గు చేటని, తమలపాకంత రోడ్డు వేసి తిరిగేది కాదని ఒకసారి కాలనీలలో గ్రామాల్లో వెళ్తే మేము వేసిన సిసి రోడ్లు తప్పా నువ్వు చేసింది ఏమీ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, డోన్ నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు, అద్వకేట్ మధుసూదన్ గౌడ్, అద్వకేట్ లక్ష్మిశెట్టి కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 19 వ రోజు కొనసాగిన ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

## -ఎస్సై మెయిన్స్ పరీక్షకు ఈ రోజు 591 మంది ఎంపిక





కర్నూలు ):పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన పురుష మరియు మహిళా అభ్యర్ధులకు కర్నూలు ప్రత్యేక పోలీసు 2 వ బెటాలియన్ లో 19 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు జరిగాయి.ఈ దేహాదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ , కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ , సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, కడప జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తుషార్ పర్యవేక్షించారు. బుధవారం 807 మంది అభ్యర్దులకు గాను 1,096 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 1096 లో 1004 మంది పురుష అభ్యర్దులు , 92 మంది మహిళా అభ్యర్దులు ఉన్నారు.వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

1600 మీటర్ల పరుగు పరీక్షలో 997 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.
767 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.
100 మీటర్ల పరుగు పరీక్షలో 767 అభ్యర్థులు పాల్గొన్నారు.
481 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.
లాంగ్ జంప్ లో 767 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.
547 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.
ఎస్సై మెయిన్స్ పరీక్షకు ఈ రోజు 591 మంది అర్హత సాధించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పగడ్బందీగా నిర్వహించాలి



అవుకు సెప్టెంబర్ 20 (మండలం ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర చెర్లోపల్లి సచివాల పరిధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ సర్వే ను బుధవారం ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ టి వినోద్ కుమార్ , డాక్టర్ జి యమునా మరియు మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు తనిఖీ చేసి సర్వే చేయు విధానము ను పరిశీలించారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ .టి. వినోద్ కుమార్ ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని ,ప్రతి వ్యక్తిని ఆరోగ్యపరంగా సురక్షితంగా ఉంచడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమని ఇందులో మొదట వాలంటీర్లు తమ క్లస్టర్ పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని సందర్శించి డాక్టర్ వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ పథకం గురించి వివరించి ఉచిత ఆరోగ్య సేవలు లభించు హాస్పిటల్స్ గురించి, ఆరోగ్య ఆసరా గురించి తెలుపుతారని, అదేవిధంగా ప్రతి ఇంటిని ఆరోగ్య కార్యకర్త, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఆశా కార్యకర్తలు రెండు టీములుగా విభజించబడి ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబంలో ఉన్నటువంటి వ్యక్తుల ఆరోగ్య సమాచారాన్ని సేకరించి అవసరం ఉన్నవారికి బిపి, షుగర్, హిమోగ్లోబిన్, యూరిన్ , మలేరియా డెంగ్యూ మరియు గళ్లపరీక్షలు ఉచితంగా చేస్తారని ఆ తర్వాత అవసరం ఉన్నవారికి వైద్య పరీక్షలు స్పెషల్ డాక్టర్స్ చే పరీక్షించే నిమిత్తము ఈనెల 30 తేదీ నుండి జరుగు జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులకు రేఫర్ చేసిన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు మందులు అందిస్తామని తెలిపారు,మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ సచివాలయాల పరిధిలో ఈ నెల 30 తేదీ నుండి ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ సచివాలయంలో ఉచిత ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా చెర్లోపల్లి గ్రామ సచివాలయంలో 5 .10 .2023 వ వ తేదీన చెర్లోపల్లి గ్రామ సచివాలయం అందు స్పెషలిస్ట్ డాక్టర్లచే ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, డాక్టర్ జి యమునా వైద్యాధికారిణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పలపాడు మాట్లాడుతూ ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్స చేసి ఇంకా ప్రత్యేక చికిత్స అవసరం ఉన్నవారికి డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ఉన్నటువంటి హాస్పిటల్స్ కి రోగులను పంపించి అవసరం ఉన్నవారికి శ్రస్త్ర చికిత్సలు మరియు ఉచిత వైద్యం కొరకు పంపిస్తామని ఆ తర్వాత డిశ్చార్జి అయిన వారిని గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం క్రింద వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది ఫాలో అప్ చేస్తారని తెలిపారు.

ఆ తర్వాత వైద్యాధికారి మరియు మండల అభివృద్ధి అధికారి గార్లు ప్రత్యేక వైవిద్య శిబిరానికి రెఫర్ చేయు వారికి జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి .మల్లేశ్వరి పబ్లిక్ హెల్త్ నర్స్ , వేణుగోపాల్ రాజు, ఆర్ దానమ్మ హెల్త్ సూపర్వైజర్స్, కళ్యాణి , శ్రీలేఖ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ,ఆరోగ్య ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది సచివాలయ వాలంటీర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటికెళ్లి వంట చేసుకోమన్నారు

## - బీజేపీ నేతల మైండ్‌సెట్‌పై సుప్రియా సూలే ఫైర్



న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నేత సుప్రియా సూలేలోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. తనను ఉద్దేశించి మహారాష్ట్ర బీజేపీ మాజీ చీఫ్ ఒకరు వివక్షాపూరిత వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. మహిళలను ఎదగనీయని వారిపక్షాన విపక్ష ఇండియా కూటమి నిలుస్తోందని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలను ఆమె తిప్పికొట్టారు. మహారాష్ట్రలో బీజేపీ మాజీ చీఫ్ ఒకరు తనను ఉద్దేశించి ఇంటికెళ్లి వంట చేసుకో అని వ్యాఖ్యానించారని ఆమె సభలో పేర్కొన్నారు. సుప్రియా సూలే మీరు ఇంటికెళ్లి వంట చేసుకోండి మేమంతా దేశాన్ని నడుపుతామని ఆయన అన్నారని, బీజేపీ మనస్తత్వం ఇదేనని ఆమె తేటతెల్లం చేశారు.

మహిళా సభ్యులపై బీజేపీ నేతలు వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తారు..అది వారి మైండ్‌సైట్‌కు అద్దం పడుతుందని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే పేర్కొన్నారు. తనకెదురైన వ్యక్తిగత అనుభవం ఇదని ఆమె చెప్పుకొచ్చారు. చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ రూపొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును మంగళవారం ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇక మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో జాప్యాన్ని ఎత్తిచూపుతూ మోదీ సర్కార్‌కు ఈ విషయంలో చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ (%జీఘఱతీఘఎ ఝఎవంష్ట్ర%) పేర్కొన్నారు. 2010లో కాంగ్రెస్ తీసుకువచ్చిన మహిళా బిల్లు తక్షణ అమలుకు ఉద్దేశించినదయితే, 2023 మహిళా బిల్లు జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అనంతరం అమలుకు నోచుకుంటుందని ఇరు బిల్లులను పోల్చుతూ జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. 2010 మహిళా బిల్లు ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేసేందుకు ముందుకు తీసుకువచ్చామని వివరించారు.అయితే 2023 బిల్లును జనగణన, డీలిమిటేషన్‌కు ముడిపెడుతూ అమలులో జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళా బిల్లులో నియోజకవర్గాల పునర్విభజనను ముడిపెట్టడంతో ఈ ప్రక్రియ క్లిష్టంగా మారిందని జైరాం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే జనగణన, డీలిమిటేషన్‌ను చేపడతారా అని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. 2023లో బిల్లును నారీ శక్తి వందనంగా పిలిచే కంటే ముందే 2010లో ఈ బిల్లును స్టాండింగ్ కమిటీ పరిశీలించిందని, 9 ఏండ్ల ముందే ప్రధాని మోదీ ఈ బిల్లును ఆమోదింపచేయాల్సి ఉందని అన్నారు. మహిళా బిల్లుపై మోదీ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని అన్నారు. ఎన్నికల్లో విజయావకాశాలు మసకబారడంతోనే కాషాయ సర్కార్‌కు నారీ శక్తి గుర్తుకువచ్చిందని ఎద్దేవా చేశారు.

# చిన్న టేకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన



కర్నూలు : సెప్టెంబర్ 20,ఆత్మ విశ్వాసం అభివృద్ధికి సోపానమని, దృఢ సంకల్పం ఉంటే లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు..కల్లూరు మండలం చిన్న టేకూరు లోనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటి నీట్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది, మెడిసిన్, ఐఐటి, ఐఐఐటి, ఎన్ ఐ టి, సెంట్రల్ యూనివర్సిటీ లకు ఎంపికైన 52 మంది విద్యార్థులను బుధవారం కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న టేకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటి నీట్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది, మెడిసిన్, ఐఐటి, ఐఐఐటి, ఎన్ ఐ టి, సెంట్రల్ యూనివర్సిటీ లకు 52 మంది విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయం అని పేర్కొన్నారు.. మెడిసిన్ కు సంబంధించి 40 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా ,ఇందులో 20 మంది మెడిసిన్ కు, 54 మంది విద్యార్థులకు గాను 32 మందికి ట్రిపుల్ ఐటీ ,ఐఐటి, ఎన్ఐటి, సెంట్రల్ యూనివర్సిటీ కి 32 మంది విద్యార్థులు ఎంపిక కావడం చాలా గొప్ప విషయమని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు.. గురుకుల కళాశాలలు వ్యక్తులుగా మరింత అభివృద్ధికి గణనీయంగా దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.. ఇదే అత్మ విశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించే దిశగా దృఢ సంకల్పం తో ముందడుగు వేయాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు..ఏ.పి.సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల సంస్థల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాలు కింద చిన్న టేకూరు గురుకుల కళాశాల విద్యార్థి రూ.50 వేలు నగదు పురస్కారం అందుకున్నట్లు కలెక్టర్ కు వివరించారు..కర్నూలు జిల్లాలో ఎనిమిది గురుకుల కళాశాలలు ఉన్నాయని, ఇందులో మూడు బాలురకు సంబంధించినవి కాగా, ఐదు కళాశాలలు బాలికలకు సంబంధించినవని, అన్ని కళాశాలల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగిందని ఆమె కలెక్టర్కు వివరించారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ఐఐటి నీట్ అకాడమీ ప్రిన్సిపల్ రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# రుణ మాఫీ లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

గద్వా, సెప్టెంబర్ 20)రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన లక్ష రూపాయల లోపు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదా రులకు పథకం ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రుణమాఫీ, జిఓ. 58, 59, గృహలక్ష్మి, ఆసరా పెన్షన్, నివాస స్థలాల పట్టాల పంపిణీ, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం, తెలంగాణకు హరితహారం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రుణమాఫీ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , జిల్లా అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్,, చీర్ల శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ పథకం సంబంధించి నిధులు బ్యాంకులలో జమ చేయడం జరిగిందని, అర్హత గల రైతుల ఖాతాల వివరాలు అందించని వారి వివరాలు సేకరించి పోర్టల్ బ్యాంకుల వారీగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ భూములలో



నివాసం ఏర్పాటు చేసుకున్న అర్హులైన వారి భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం జి. ఓ. నం. 58, 59 ద్వారా అవకాశం కల్పించి 58 లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరిగిందని, 59 క్రింద దరఖాస్తు చేసుకున్న వారికి నోటీసులు అందించడం జరిగిందని, జి ఓ నిబంధనల మేరకు ప్రభుత్వ రుసుము చెల్లించిన వారి భూముల క్రమబద్ధీకరణకు చర్యలు తెలిపారు. ఇంటి నివాస స్థలం కలిగిన అర్హులైన వారికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకున్న వారి సంబంధిత వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన పెన్షన్ దారు స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో నివాస స్థలాలకు పట్టాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేసి మరింత సాగు విస్తీర్ణం పెంచే విధంగా రైతులను ప్రోత్సహిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ హరితహారం పథకం కింద జిల్లాకు నిర్దేశించిన పలక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టడంతో పాటు సంపద వనాల క్రింద మొక్కలు నాటేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్సు లో వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గిరిదారి అపార్ట్మెంట్ లో నెలకొల్పిన గణనాథుడికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



బండ్లగూడ, సెప్టెంబర్ 20 బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ వార్డు  వార్డు గిరిధారి అపార్ట్మెంట్ లో నెలకొల్పిన వినాయకుడికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల ఆధ్యాత్మిక శోభ నెలకొందన్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బిజెఎంసీ బుర్ర మహేందర్ గౌడ్,కార్పొరేటర్లు  తదితరులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ కు గట్టు మండలం ఎంపిక



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 20 జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నీతి ఆయోగ్ గుర్తించిందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి నీతి ఆయోగ్ ద్వారా గట్టు మండలం ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గట్టు మండలంలో విద్యా, వైద్యం, ఆరోగ్యం,

, వ్యవసాయం, ఇన్ఫ్రాస్ట్రక్చర్  తదితర అంశాల తో పాటు ఇంకా మరిన్ని సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ఏడాది పొడవున నిర్వహించి మండలాన్ని అభివృద్ధి చేసేలా తగు ప్రణాళిక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

## ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

## అన్నదానం ఎంతో మహోన్నతమైనది





రాజేంద్రనగర్, సెప్టెంబర్20

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్  అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిభావనను పెంపొందించుకోవాలని ఆయన కోరారు. బుధవారం వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ బన్సీలాల నగర్‌లో శ్రీనివాస సేవా సమితి వ్యవస్థాపకుడు పెండ్యాల సాయి మాలిక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా గణనాథుడికి పూల మాలలు వేసి తమ మొక్కులను తీర్చుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్  మాట్లాడుతూ...అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మిన్న అన్నారు.

వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.శ్రీనివాస సేవా సమితి ముందకు వచ్చి దేవుని సన్నిదిలో అన్నదానం చేయడం అభినందనీయమని తెలిపారు.శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి,ఏసీపీ గంగాధర్, ఇన్ స్పెక్టర్ నాగేంద్రబాబు ,రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పలుగు చెరువు మహేష్,రగడంపల్లి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుతో చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత

## బిజెపి రాష్ట్ర నాయకురాలు కె ఉమామహేశ్వరి రెడ్డి



మహిళా రిజర్వేషన్ బిల్లుపై హర్షం వ్యక్తం చేసిన మహిళలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర మంత్రివర్గం ఆమోదించడం పట్ల బిజెపి రాష్ట్ర నాయకురాలు కొమిరెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కేంద్ర మంత్రిమండలి మహిళలకు చట్ట సభల్లో 33% రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం పట్ల

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడ లో ప్రధాని మోడీకి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ధన్యవాదాలు ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ రెడ్డి మహిళా రిజర్వేషన్ బిల్లు మహిళా లోకానికి సంతోషకరమైన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాల్లు  అపర్ణ ,వనిత, అనురాధ ,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



శంషాబాద్, సెప్టెంబర్ 20

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన శంషాబాద్ మండల బీఆర్ఎస్ నేత జిట్టా భాగ్యమ్మ కుటుంబాన్ని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు , గనులు భూగర్భవనరుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. బుధవారంశంషాబాద్ మండలం గొల్లపల్లి

మాజీ సర్పంచ్ సిద్దులు కుటుంబ సభ్యురాలు అయిన భాగ్యమ్మ గతవారం అనారోగ్య పరిస్థితి లతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంత్రి మహేందర్ రెడ్డి గొల్లపల్లిలోని వారి నివాసంలో నిర్వహించిన దశదినకర్మలో పాల్గొని, భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# డివిజన్ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

## - కార్పొరేటర్ సంగీతప్రజలకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తా



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 డివిజన్ పరిధిలో ఉన్న కాలనీలో బస్తీలలో పౌరులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం సంగీత గౌరీ శంకర్ అన్నారు. బుధవారంఅత్తాపూర్ డివిజన్ పరిధిలోని శివానగర్ లో 6.15 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు  పనులకు అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, సర్కిల్ ప్రాజెక్టు అధికారిణి రాధా రాణి తో కలిసి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ... బస్తీలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే దశలవాదిగా పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ప్రజాధనం వృధా కాకుండా కాంట్రాక్టర్లు

నాణ్యతతో కూడుకున్న పనులు చేపట్టాలని సూచించారు. అభివృద్ధి పనులలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని కార్పొరేటర్ సంగీత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సులిగే వెంకటేష్ ,బిటుకూరి సిద్దేశ్వర్ ,మోతిలాల్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# మహాత్మా న్యాయమెక్కడ??

సెప్టెంబర్: కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణం లో

అంధకారంలో వున్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో పరుగులు తీయించి, లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించి, ప్రపంచపటంలో తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారంటూ నేడు ఆయన అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ ఉభయ తెలుగురాష్టాలలోనే కాకుండా, భారతదేశంలోనే కాకుండా, ప్రపంచంలోనే పలుదేశాలలో ఆయన ప్రశేశపెట్టిన సంస్కరణల మూలంగా లబ్దిపొందిన లక్షలాది యువతీ, యువకులు ఎక్కడికక్కడ నిరసనగా రోడ్లమీదకు వచ్చి బాబుతోనే మేము అంటూ సంఘీభావం తెలుపుతున్న సందర్భంలో మన రాష్ట్రంలో వైసిపిప్రభుత్వం అంతకంతకు కక్ష పూరితంగా వ్యవ హరిస్తున్న ందులకు నిరసనగా స్థానిక గాంధీరోడ్ నందలి మహాత్మా గాంధీ విగ్రహానికి పులమాలలు వేసి నివాళులు అర్పించి, ప్లకార్డులతో మా నాయకుడు నారా చంద్రబా బునాయుడు గారికి సంఘీభావం తెలిపిన యీ కార్యక్ర మంలో పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్ఛార్జ్ సిజె.వెకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధ య్య, కడప పార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.మల్లికార్జున, కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి



లక్ష్మీనరసింహా, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యని ర్వాహక కార్యదర్శి కూనపురి రాముునా యుడు, నందమూరి యువసేవాసమితి కార్య దర్శులు ఎస్.సురేష్ కుమార్, డా.మచ్చా నా గ భ ూ ష ణ ం ( అ ఖ ం డ ), కార్యవర్గసభ్యులు ఎమ్.బాలచెన్నయ్య, ఎమ్.శివరామ్, ఎమ్.గోపాల్, కె.రమణారెడ్డి, పి.మురళీకృష్ణ, పట్టణ నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొని, మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారు అక్రమ అరెస్ట్ అయినప్పటి నుండి బయటికి వచ్చేవరకూ ప్రతిరోజూ పలు ప్రార్ధనా మందిరాల్లో పూజలు చేస్తున్నామని తెలియజేస్తున్నాము.

నందమూరి యువసేవాసమితి
ప్రొద్దుటూరు, కడపజిల్లా.

# రాయలసీమ అంటే ఫ్యాక్షన్ కాదు

:21: సెప్టెంబర్: కడప నగరం కొట్లాటలు,పోట్లాటలు, కుమ్ములాటలు, దౌమ్మీలు అంతకన్నా కాదు.ఏ ప్రాంతానికి లేనంత గొప్ప చరిత్ర ఉంది!!. ఎంతో వైభవం ఉంది. మరెంతో వైభోగం పొందింది!!. మాడుగుల నాగఫణి శర్మ (జననం 1959 తాడిపత్రి, అనంతపురం)

లక్కోజు సంజీవరాయశర్మ (1907-1997 (ప్రొద్దుటూరు, కడప) గణిత బ్రహ్మగా పేరొందిన వీరు ప్రపంచంలో ఆరు వేల గణితా వధానాలు చేసిన ఏకైక వ్యక్తి అన్నమయ్య (1408-1503 రాజంపేట కడప) తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయ కారుడు!!.

కుందాచార్యుడు (కొనకొండ్ల - గుంతకల్లు -అనంత పురం.

తరిగొండ వెంగమాంబ (1730 - 1817 తరిగొండలో చిత్తూరు జిల్లా) 19వ శతాబ్దపు తెలుగు కవయిత్రి.

పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కందిమల్లాయపల్లి, కడప!!. 17వ శతాబ్దములో కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి. హేతువాది. సంఘ సంస్కర్త.వేమన (సుమారు 1652-1730 మధ్యకాలం- కడప జిల్లా.

మొల్ల (1440 -1530 ుగోపవరం- కడప) 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి.గజ్జెల మల్లారెడ్డి (1925 ఆంకాళమ్మ గూడూరు- కడప) ఈయన ఒక అభ్యుదయ, వ్యంగ్య కవి.

గువ్వల చెన్నడు (17-18 శతా బ్దాల శతక కవి) కడప జిల్లా రాయచోటి ప్రాంతానికి చెందిన గువ్వల చెన్నడు " గువ్వల చెన్నా" అనే మకుటంతో శతకాన్ని రచించాడు!!.

పుట్టపర్తి నారాయణాచార్యులు (1914-1990 చియ్యేడు-అనంత పురం) తెలుగు పదాల తో "శివ తాండవం" ఆడించిన కవి.

తరిమెల నాగిరెడ్డి (1917-1976 తరిమెల (గ్రామం-అనంతపురం)

%దీ.చీ% రెడ్డి (బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి 1908-1977) జన్మస్థలం కొత్తపల్లి- పులి వెందుల, కడప జిల్లా!!. బి.ఎన్.రెడ్డి తెలుగు సినిమా దర్శకుడు మరియు నిర్మాత. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన తొలి దక్షిణ భారతీయుడు. పద్మ భూషణ్ పురస్కార గ్రహీతబి నాగిరెడ్డి (బొమ్మిరెడ్డి నాగిరెడ్డి 1912-2004 విజయ ప్రొడక్షన్స్ ) దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన వ్యక్తి.కె.వి.రెడ్డి (జూలై 1, 1912 - 1972 అనంతపురం జిల్లా తాడిపత్రి) కదిరి వెంకటరెడ్డి తెలుగు సినిమాలకు స్వర్ణ యుగమైన, 1940-1970 మధ్య కాలంలో ఎన్నో ఉత్తమ చిత్రాలను తెలుగు తెరకు అందించిన ప్రతిభా వంతుడైన దర్శకుడు,నిర్మాత మరియు రచయిత!!.టీ.జి. కమలాదేవి (1930 - 2012 కార్వేటి నగరం చిత్తూరు) ఈమె తెలుగు సినిమా నటి మరియు స్నూకర్ క్రీడాకారిణిజిక్కి (1938-2004 చిత్తూరు జిల్లాలోని చంద్రగిరిలో జననంనీలం సంజీవరెడ్డి (1913-1996, ఇల్లూరు (గ్రామం అనంతపురం) భారత రాష్ట్రపదామోదరం సంజీవయ్య (1921%--%1972 కల్లూరు కర్నూలు) మొదటి దళిత ముఖ్యమంత్రి మునెయ్య (కడప జిల్లా- దొమ్మర నంద్యాల (గ్రామం) ఈయన ప్రముఖ జానపద గాయకుడు.

జిడ్డు కృష్ణమూర్తి (1895-1986 మదనపల్లె చిత్తూరు జిల్లా)

బళ్ళారి రాఘవ (1880-1946 తాడిపత్రి అనంతపురం జిల్లా)

శంకరంబాడి సుందరాచారి (1914-1977 తిరుపతి చిత్తూరు జిల్లా)

%జ.= =వ౹౹ఎ% (1880-1951 కట్టమంచి చిత్తూరు)

కట్టమంచి రామలింగారెడ్డి ప్రతిభా వంతుడైన సాహితీవేత్త, విద్యావేత్త, పండితుడు, వక్త, రచయిత, హేతువాది. ఆదర్శ వాది, రాజ నీతిజ్ఞుడు!.

గడియారం వేంకట శేషశాస్త్రి (1894 పెదముడియం కడప)

పరాయిపాలనను నిరసించి స్వాతంత్ర్య కాంక్షను అణువణువు నా రగుల్చుతూ రచించిన మహా కావ్యమే 'శ్రీ శివభారతం'. జానమద్ది హనుమచ్ఛాస్త్రి (1926-2014 రాయదుర్గం అనంతపురం)తెలుగులో ఒక విశిష్టమైన బహు గ్రంథ రచయిత..!!

మధురాంతకం రాజారాం (1930-1999 మొగరాల గ్రామం చిత్తూరు జిల్లా)బుడ్డా వెంగళ రెడ్డి- ఉయ్యాలవాడ, కర్నూలు జిల్లా. 185 గ్రామాల ప్రజలకు గంజి పోసి బ్రతికించాడు. బ్రిటిష్ రాణి చే మన్నన పొందిన దానశీలిఉయ్యాలవాడ నరసింహారెడ్డి (జననం 18 శతాబ్దం తొలినాళ్ళ లో-మరణం-1847 జన్మస్థానం రూపనగుడి కర్నూలు జిల్లా)

సురభి నాటకం. బాల తిమ్మయ్య గారి పల్లి(సురభి గ్రామం)- చక్రాయపేట (మం).- కడప జిల్లా.

రాయలసీమ అంటే ఇది!!.

తిరుపతి వేంకట కవులు

పద్మనాభం

పసుపులేటి కన్నాంబ

చిత్తూరు నాగయ్య

పోలుదాసు(వెల్లాల) శాంతకుమారి ప్రొద్దుటూరు- కడప జిల్లా.

కలియుగ వైకుంఠం- తిరుమల

ఆంధ్ర అయోధ్య-ఒంటిమిట్ట

కృతయుగప్రాశస్త్యం- అహోబిలం

తొలి విష్ణు దేవాలయం- నందలూరు

తొలి విద్యాకేంద్రం-పుష్పగిరి

కదిరి లక్ష్మీ నృసింహుడు

గండి వీరాంజనేయుడు

లేపాక్షిజిభక్త కన్నప్ప- ఊటుకూరు- రాజంపేట- అన్నమయ్య జిల్లా.రాయలసీమ అంటే అంటే

10 పది సుమోలు

వెనక100 మంది ఫాక్షనిస్టులు


వాళ్ళ చేతుల్లో ఉండే వేట కొడవళ్ళు

నలువైపులా విసిరేసే నాటు బాంబులు కాదు. కాదు. కానే కాదు. తలెత్తి సగర్వంగా చాటి చెప్పండి. ఇది మా గడ్డ.

# అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న వార్డెన్స్ మునేయ్య, బాలుడు లను సస్పెండ్ చేయాలి...

21: సెప్టెంబర్: కడప జిల్లా

బ్రహ్మంగారిమఠం లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ మునేయ్య, కందిమల్లాయపల్లె లో ఉన్న ఎస్సీ-2 హాస్టల్ వార్డెన్ బాలుడు ల అవినీతి అక్రమాలపైన తక్షణమే విచారణ జరిపించి సస్పెండ్ చెయ్యాలని కోరుతూ... రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్ వైఎఫ్) జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు డిమాండ్ చేశారు.. బ్రహ్మంగారిమఠంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో ఆయన మాట్లాడుతూ.....బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో సుమారుగా 350 మంది ఉన్నారని అదే విధంగా కందిమల్లాయపల్లి లో ఉన్న ప్రభుత్వ ఎస్సీ-2 హాస్టల్ లో 90 మంది విద్యార్థులు ఉన్నారని కానీ సెలవు రోజులల్లో మాత్రం ఒక్క విద్యార్థి కూడా హాస్టల్ లో ఉండరని స్కూల్స్ ఉన్నప్పుడు కూడా ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో 80 మంది లోపు , కందిమల్లాయల్లె ఉన్న ఎస్సీబి2 హాస్టల్ లో 20 మంది మాత్రమే ఉంటారని




బయోమెట్రిక్ మాత్రం పూర్తిస్థాయిలో నమోదు చేసుకుంటున్నారని అక్కడ స్థానికంగా ఉన్న విద్యార్థులను చేర్చుకొని స్కూల్ లోకి వారి ఇళ్ల వద్దకు వెళ్లి బయోమెట్రిక్ నమోదు చేయిస్తున్నారని విద్యార్థులు రాత్రి సమయాల్లో కూడా హాస్టల్ లో ఉండటం లేదని వారి ఇళ్లకు వెళ్లిపోతున్నారని బయోమెట్రిక్ కి అక్కడ ఉన్న విద్యార్థులకు భారీగా వ్యత్యాసం ఉంటుందని బయోమెట్రిక్ లో విద్యార్థులు ఉన్నట్లు నమోదు చేసుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని మెస్ బిల్లులు మాత్రం పూర్తి స్థాయిలో నమోదు చేసుకుంటున్నారని అక్రమంగా

ప్రభుత్వ సొమ్మును కాజేస్తూన్నారని అక్కడ ఉన్న వార్డెన్లు మునేయ్య, బాలుడు లు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని గతంలో కూడా వీరి మీద అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని కావున తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వార్డెన్లు పైన విచారణ జరిపించి సస్పెండ్ చెయ్యాలని లేని పక్షంలో ఆందోళనకు సిద్దమవుతామని వారు డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ వైఎఫ్ జిల్లా నాయకులు షరీఫ్ పాల్గొన్నారు...

# దేవుని కడప చెరువులో ఘనంగా గణేష్ నిమజ్జనం

**కడప నగరంలో దేవుని కడప చెరువులో ఘనంగా గణేష్ నిమజ్జనం....**



గణేష్ నిమజ్జనం కు వచ్చే భక్తుల కోసం నీళ్ళు, సమోసా, గుగుళ్లు ఏర్పాటు చేసిన టీడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కడప టిడిపి ఇంఛార్జి మాధవి రెడ్డి....నీళ్ళు, సమోసా, గుగుళ్లు లను భక్తులకు పంపిణీ చేసిన టీడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కడప టిడిపి ఇంఛార్జి మాధవి రెడ్డి....పాల్గొన్న టీడిపి నాయకులు, కార్యకర్తలు....

# టి.డి.పి. పార్టీ నుండి వై.సి.పి. పార్టీ లోకి చేరిక




ధి:21: సెప్టెంబర్: కడప జిల్లా వల్లూరు మండలం తప్పెట్ల గ్రామంలో 35 కుటుంబాలు టిడిపి నుడి వైసీపీ లోకి చేరిక

జననేత, మఖ్యమంత్రివర్యులు వైబియస్‌బిజగన్మోహన్‌బిరెడ్డి గారు కులాలకు, మతాలకు , వర్గాలకు మరియు పార్టీలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి........ ప్రజలకు మేలు చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి అండగా, తోడుగా మరియు నీడగా ఉండలని తాము పార్టీ లో చేరమని తెలియజేశారు ......వల్లూరు మండలం తప్పెట్ల గ్రామా పంచాయతి లో టి.డి.పి. పార్టీ నుండి వై.సి.పి. పార్టీ లోకి చేరిన సుమారు 35 కుటుంబాలు పార్టీ కండువా వేసి ఆహ్వానించిన కమలాపురం ఎమ్మెల్యే పిబిరవీంద్రనాథ్‌బిరెడ్డి గారు రాష్ట్ర %ూౄూ=ుజ% చైర్మన్ మల్లికార్జునబిరెడ్డి గారు మండల కన్వీనర్ వీరారెడ్డి గారు

పాల్గొన్న మండల నాయకులు మరియు స్థానిక నాయకులు

# తెలుగు సినిమా బతికినంత వరకు ప్రేక్షకుల మనసుల్లో ఆయన ఉంటారు: చిరంజీవి



21: సెప్టెంబర్:

హైదరాబాద్: ఎన్నో సినిమాల్లో నటించి ప్రేక్షకుల మనసుల్లో సుస్థిర స్థానాన్ని సొంతం చేసుకున్నారు నటుడు అక్కినేని నాగేశ్వరరావు నేటి నుంచి ఆయన శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అన్నపూర్ణ స్టూడియోస్‌లో నాగేశ్వరరావు విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. సినీ ప్రముఖులంతా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి ఏఎన్నార్‌ను గుర్తు చేసుకుంటూ ట్వీట్ చేశారు.'అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆప్యాయంగా, గౌరవపూర్వకంగా ఆ మహానటుడికి నివాళులర్పిస్తున్నాను. ఆయన తెలుగు సినిమాకే కాదు.. భారతీయ సినీ చరిత్రలోనే ఓ దిగ్గజ నటుడు. ఆయన వందలాది చిత్రాల్లో నటించి.. తెలుగు ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు. తెలుగు సినిమా బతికినంత వరకు నాగేశ్వరరావు ప్రేక్షకుల మనుసుల్లో నిలిచి ఉంటారు. ఆ మహానుభావుడి శతజయంతి సందర్భంగా అక్కినేని కుటుంబంలోని ప్రతి ఒక్కరికి, నా సోదరుడు నాగార్జునకు.. అలాగే నాగేశ్వరరావును అభిమానించే కోట్లాది మంది సినీ ప్రేమికులకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు' అని చిరంజీవి ట్వీట్‌లో పేర్కొన్నారు.

# 9వ రోజు గడప గడపకు పాదయాత్ర

- కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గడప గడపకు పాదయాత్ర
- బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం
- పినపాక నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అభివృద్ధి చేసింది పాయమే
- పేదోడి కల నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి
- కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీ ఖజానాని సంపాదించుకున్న కల్వకుంట్ల కుటుంబానికి ఇంటికి పంపే రోజులు 2 నెలలు మాత్రమే
- మనసున్న మహానాయకుడికి ఘనస్వాగతం పలికిన మహిళాలు











భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలోని, శివలింగాపుర, పాత మణుగూరు, శ్రీరామ్ నగర్ బస్తి, గాంధీబొమ్మ సెంటర్, మంగలిగట్టు, గణేష్ బజారు, చైతన్య బజారు,ఏరియాలో 9వ రోజు గడప గడపకు పాదయాత్ర జనప్రభంజనంతో ఘనంగా సాగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకి మహిళలు హారతులతో స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ప్రతి పేదోడికి అండగా నీలేచే కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం గడప గడపకు పాదయాత్ర లో బాగాంగా ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జరిగే ప్రయోజనాలను ప్రజలకి వివరించారు. పేద ప్రజలకి మేలు జరిగే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పాయం అన్నారు!

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 2 00 000 రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని!
- 5 లక్షల రూపాయలకి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తుంది!
- 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ కావాలంటే!
- ఆరోగ్యశ్రీ ద్వారా 5 00 000 ఐదు లక్షలు కావాలంటే!
- కుటుంబంలోని వృద్ధులు ఇద్దరు ఉంటే 5000ఐదు వేలు ఒక్కరైతే 4000 నాలుగు వేల రూపాయలు అందిస్తుందని! తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ కార్డ్స్ గురించి వివరించారు.కాళేశ్వరంతో ప్రాజెక్టు నిధులతో కాసుల కుటుంబ మారినది కల్వకుంట్ల కుటుంబం మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఎన్నో అక్రమాలను చేయడమే కాక అధికమొత్తంలో డబ్బును కల్వకుంట్ల కుటుంబం కూడాబెట్టుకుందని అన్నారు. ఇలాంటి ప్రజలకి కనీసం అందని పథకాలతో మాయమాటలు చెప్పే ప్రభుత్వం కావాలా పేదోడిని రాజుగా చూసే కాంగ్రెస్ పార్టీ కావాలో నిర్ణయించుకొని హస్తం పార్టీకి ఓటు వేసి పేదోడి కలలను సాకారం చేసుకోవాలని అభివృద్ధి పేరుతో ఆక్రమాలను కేరాఫ్ అడ్రస్ గా మారిన బిఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబ పాలనని గద్దెదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హే సేవ పక్షోత్సవాలలో విజేతలకు బహుమతుల అందజేసిన సర్పంచ్





ఏర్గట్ల న్యూస్ సెప్టెంబర్ 20 మార్పు దినపత్రిక ప్రతినిధి:ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హే సేవ పక్షోత్సవాల లో భాగంగా పాఠశాల లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం,చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విజేతలకు బుధవారం బహుమతులు గ్రామ సర్పంచ్ కట్కామ్ పద్మ సాగర్ రెడ్డి,ఉప సర్పంచ్ చిలుక బాగిర్థ కిషన్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ ,లక్ష్మీ నర్సయ్య ,మురళి,ఐకెపి సీసీ సంతోష్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న డా.నరేష్



కూకట్ పల్లి న్యూస్ సెప్టెంబర్ 20 మార్పు దినపత్రిక ప్రతినిధి:
ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని గణేష్ మండపాలలొ నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలలో బి.జె.పి నాయకులు డా.నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వామి వారి దగ్గర వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా సభ్యులందరితో మాట్లాడుతూ మహిళలందరికీ 33 శాతం రాజకీయాలలో రిజర్వేషన్ కల్పిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్లో
బిల్లు ప్రవేశపెట్టించినందుకు శుభాకాంక్షలు తెలిపినారు. భారతీయ జనతా పార్టీ మహిళా పక్షపాతి పార్టీ అని మరోసారి ఈ సందర్భంగా రుజువు చేసినందుకు నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశ అభివృద్ధికి మహిళల పాత్ర చాలా అవసరం అని, రాబోయే రోజులలో రాజకీయాలలో మహిళలు రాణించాలని, 2028-29 దేశంలో జరిగే అన్ని రాష్ట్రాల ఎలక్షన్లలో అటు పార్లమెంట్ లోను ఇటు శాసనసభలోను మహిళలు పెద్ద ఎత్తున విజయం సాధించాలని మహిళా సాధికారతను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా నరేష్ మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.నరేష్ తో పాటు బీజేవైఎం శ్రీనథ్, వివేకానంద డివిజన్ జనరేల్ సెక్రటరీ రాజు, బస్కర్ రెడ్డి, కాలనీ వెల్ఫేరే అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల నిరవధిక సమ్మెకు మద్దతు

## - అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పాయం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- మణుగూరు మండల కేంద్రంలోని అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ చేసిన సహాయాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించడం లేదని చెప్పారు. అదేవిధంగా కరోనా కష్టకాలంలో చేసిన సేవలు, ఎవరు చేయలేదని కుటుంబాలను పిల్లలను వదిలి సేవలు చేశారు అని అన్నారు.

అంగన్వాడి డిమాండ్స్

- అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి.
- కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలి
- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలి.
- మినీ టీచర్స్ ఎటువంటి షరతులు లేకుండా మెయిన్ టీచర్ గా గుర్తించాలి.
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు ఇవ్వాలి.
- వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలి.
- ప్రథమ భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలి.
- సమ్మె నోటీసులో తెలియజేసిన ఇతర డిమాండ్స్ అన్నిటిని పరిష్కరించాలి.ఈ కార్యక్రమంలో మణుగూరు



మండలం వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్, విరంకి వెంకట్రావు గౌడ్, టీవీ సుబ్బారెడ్డి, తాటి బిక్షం, పల్లపు తిరుమలేష్, మాదాడి రాజేష్,చింతల కృష్ణ, శీలం రామకృష్ణ, తమ్మిశెట్టి సాంబ, ప్రశాంత్, కోడి అశోక్, కారం నాగేంద్రబాబు,తదితరులు పాల్గొన్నారు.





# ధర్మపురిలో ఉచిత మెగా వైద్య శిబిరం

## -కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్



ధర్మపురి న్యూస్ సెప్టెంబర్ 20 మార్పు దినపత్రిక ప్రతినిధి: ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకోని డెంగ్యూ వైరల్ జ్వరాలు, గుండె సంబంధిత, దంత (డెంటల్) సంబంధిత వ్యాధులకు, జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలో తేది 22/09/2023 శుక్రవారం రోజు ఉదయం ఎనిమిది గంటలకు స్థానిక 11వ వార్డ్ కౌన్సిలర్ జక్కు పద్మ రవీందర్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ మెడికవర్ ఆసుపత్రి కరీంనగర్ సీనియర్ వైద్యులతో పాటు, జగిత్యాల సీనియర్ దంత వైద్య నిపుణుడు డాక్టర్ ఎడమల శైలందర్ రెడ్డి వారి సహాయ సహకారంతో.. సంగీవాడ శ్రీలక్ష్మి నరసింహ రెసిడెన్సీ అపార్ట్ మెంట్ పార్కింగ్ స్థలంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. కావున పట్టణ ప్రజలు, ఉద్యోగులు, ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని స్థానిక కౌన్సిలర్ జక్కు పద్మ రవీందర్ కోరారు. వారు మాట్లాడుతు సీజనల్ వ్యాధులు పైన కరీంనగర్ మేడి కవర్ ఆసుపత్రి వైద్యులతో పాటు జగిత్యాలకు చెందిన సీనియర్ దంత వైద్య నిపుణుడు డాక్టర్ ఎడమల శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరంను శుక్రవారం రోజు ఉదయం ఎనిమిది గంటల నుండి తోమ్మిది గంటల వరకు షుగర్, ఈసీజీ, బీపీ, రక్త, టెంపరేచర్, దంత వైద్య పరీక్షలు నిర్వహించి, పది గంటల నుండి ఓపి సేవలు ప్రారంభించి, పరీక్షల తధానంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుంది అని వారు తెలిపారు. ధర్మపురి పట్టణ ప్రజలు, ఉద్యోగులు, ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.


# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ముత్యాల సునీల్ కుమార్

కమ్మర్ పల్లి న్యూస్ సెప్టెంబర్ 20 మార్పు దినపత్రిక ప్రతినిధి: కమ్మర్ పల్లి మండలంలోని చౌటుపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ జిల్లా కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుకలిసి హాజరై పార్టీ కార్యాలయం ప్రారంభించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు మండల నాయకులు సుంకేట రవి మాట్లాడుతూ కమ్మర్పల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని రాబోయే ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలో బాల్కొండ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని గెలిపించుకొని బాల్కొండలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# దేశంలోనే తెలంగాణ పథకాలు గొప్పవి

## - కోటి 25 లక్షల రూపాయల సీసీ రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- అశ్వాపురం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించి మల్లెల మడుగు, రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలో 1 కోటి 25 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించారు. గ్రామాలలో వారికి మంగళ హారతులతో పూల వర్షంతో డబ్బు చప్పులతో ఘన స్వాగతాలు పలకడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మనసున్న మహారాజు ప్రజల అవసరాలను గుర్తించి అడగకుండానే అన్ని ఇస్తున్నారని ఆయన అన్నారు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతూ అనేక పథకాలు తీసుకువచ్చి పేదోళ్ల పెద్ద కొడుకులా వ్యవహరిస్తున్నారు.పినపాక నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నానని ఆయన అన్నారు. పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు.ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని ఆయన అన్నారు గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారుప్రతి పల్లెకు పక్కా రోడ్ల నిర్మించాలని సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు గ్రామాలను మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడి సహాయం చేయాలని ద్రుడ సంకల్పంతో రైతుబంధు రైతు బీమా వంటి పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారు అన్నారు. రానున్న రోజుల వ్యవధిలో గ్రామాలు మారుతాయని అయిన అన్నారు తెలంగాణ సర్కార్ అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్నదని అన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలతో రాష్ట్రం పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలవడం సీఎం కేసీఆర్ గొప్పతనం అని కొనియాడారు.

# CHC వ్యవసాయ పరికరముల అద్దె కేంద్రాన్ని ప్రారంభించిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం జనవాహిని ప్రతినిధి :- గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ వెలుగు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన %జఎజ% వ్యవసాయ పరికరముల అద్దె కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వెలుగు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన %జఎజ% వ్యవసాయ పరికరముల అద్దె కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %�డ% పినపాక శాసనసభ్యులు %�డ% భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది, తానే స్వయంగా ట్రాక్టర్ నడపడం జరిగింది.

# కేసీఆర్ పాలనలోనే సంక్షేమం

- జనం గుండెల్లో గులాబీ జెండా
- బిఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి
- కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారు 250
- కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరరు రేగా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- అశ్వాపురం మండలం పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో మొండికుంట, రామచంద్రాపురం గ్రామపంచాయతీ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 250 కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు, మొండికుంట గ్రామంలో తోలిత బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు, కెసిఆర్ కాలనీ ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి గొప్ప మన్నన్నలు పొందిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు.సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్ పార్టీ నుంచి కార్యకర్తలు నాయకులు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని అన్నారు.తనను నమ్ముకొని పార్టీల చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ప్రజల మద్దతుతో మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు.అన్ని వర్గాల మేలు కోసం పరితపిస్తున్న బిఆర్ఎస్ గులాబీ జెండా జనం గుండెల్లో నిలిచిపోయింది అని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా జిల్లాకు ఒక వైద్య కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ ఉత్త హామీలే ఎలాగైనా అధికారంలోకి రావాలని ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు ఇచ్చి మోసం చేయాలని చూస్తున్నారు దమ్ముంటే ముందుగా వారి పాలిత రాష్ట్రాలలో అమలు చేసి చూపించాలని వారు సవాల్ విసిరారు.మొన్న హైదరాబాద్ కు వచ్చిన కాంగ్రెస్ నాయకులు అన్ని అబద్ధాలే మాట్లాడారని ప్రజలను మోసం చేసేందుకు భారీ స్కెచ్ వేశారని,

ఇందుకు వారి ఇచ్చిన హామీలే నిదర్శనమ అన్నారు.దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు నాలుగు రాష్ట్రాలు ఉన్నాయి ఇక్కడ ప్రకటించిన హామీలు ఆయా రాష్ట్రాలలో అమలు చేసి చూపించాలన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కాంగ్రెస్ బిజెపి నాయకుల కండ్లకు కల్పించడం లేదన్నారు.

# ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది.....!

## - క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- బుధవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మణుగూరు మండలం స్థాయి పాఠశాల క్రీడా ఉత్సవాలు ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది , క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. శారీరక శ్రమతో కూడిన క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకుపోతుంది అన్నారు. అన్ని రకాల క్రీడలను అనుకూలంగా పనిచేసే క్రీడాలకు క్రీడా రంగానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. క్రీడాకారులు మంచిగా ఆడి జాతీయ స్థాయిలో విజయం సాధించడానికి దేశానికి మన తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ కి మంచి పేరు తేవాలని కోరారు నాకు క్రీడలు అంటే ఇష్టం అని క్రీడలకు క్రీడాకారులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సదుపాయాలు కల్పించి వారి నైపుణ్య ప్రదర్శించే అవకాశం కల్పించింది అన్నారు.

# కాంగ్రెస్ తుఫానులో బీఆర్ఎస్ కొట్టుకపోవటం ఖాయం

## మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు అహంకరానికి నిదర్శనం.

## కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షులు రామనాథం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం జనవాహిని ప్రతినిధి :- తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ మంత్రులు, నాయకుల మాటలు తమ స్థాయిని దిగజార్చుకొని మాట్లాడుతున్నారని జాతీయ హెూదా రాని పార్టీకి కొత్త పేరును పార్టీ అధ్యక్షుడు ప్రకటించుకుని లేనిపోని హడావుడి చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు.ఈ. బయ్యారం క్రాస్ రోడ్డు లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పార్టీని విమర్శిస్తే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందనే భ్రమలో బిఆర్ఎస్ నాయకులు ఉన్నారని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం తమ పాలన ఎలా కొనసాగిస్తుందో ప్రజలు గమనిస్తారని అంతేగాని అవినీతిలో కూరుకుపోతున్న బిఆర్ఎస్ లాంటి పాలన కాంగ్రెస్ పార్టీకి చేతకాదని గతంలో పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గడ్డపై ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ఎటువంటి పథకాలు తీసుకువచ్చిందో ప్రజలు గమనించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలలకొక ముఖ్యమంత్రి మారుతాడంటూ హరీష్ రావు చేసిన వ్యాఖ్యల పట్ల మండిపడ్డారు.తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి అందుకే నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని అన్నారు.ముందుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ,మంత్రి హరీష్ రావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.మరో మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతిని పూర్తిస్థాయిలో వెలికి తీస్తామన్నారు.ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు గీద సాయిబాబు,తాళ్లూరి కాంతారావు,మాటూరి ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదు

CPI రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం జనవాహిని ప్రతినిధి :- మణుగూరు అఖిలపక్ష పార్టీలు సిపిఐ పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల పత్రికా విలేకరుల సమావేశం.బొగ్గు ముఠా కార్మికులు కోల్ ట్రాన్స్పోర్ట్ గుమస్తాకార్మికులతో సమావేశం

కార్మికులకు వెంటనే అగ్రిమెంట్ చేయాలి అఖిలపక్ష పార్టీ నాయకులు.బుధవారం నాడు మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో బొగ్గు ముఠా గుమస్తా కార్మికుల కు అగ్రిమెంట్ చేయాలని కోరుతూ మణుగూరు పక్ష పార్టీ రాజకీయ నాయకులు పాల్గొన్నారు. బి అయోధ్య ( %జూ×% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు), కరివేది వెంకటేశ్వరరావు ( కె.వి.ఆర్) చందా సంతోష్, కాటబోయిన నాగేశ్వరరావు (కాంగ్రెస్), ముత్యాలవెంకటేశ్వరరావు, లింగంపల్లి రమేష్ (బీజేపీ), ఆర్ మధుసూదన్ రెడ్డి (సిపిఐ ఎంఎల్ ప్రజాపంద), %జూ% మిడిదొడ్లనాగేశ్వరరావు (సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ), ఉప్పు తల వెంకటేశ్వరరావు (సిపిఎం), కూచిపూడి బాబు (తెలుగుదేశం). వెలగలపల్లి జాన్ (ఐఎన్టియుసి), తదితర నాయకులు పాల్గొని మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుండి కార్మికుల పక్షాన ఏఐటీయూసీ సిపిఐ పార్టీ నాయకత్వంలో కార్మిక హక్కుల కోసం అనేక అగ్రిమెంట్లు చేశామని, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత కార్మికులను చీల్చి అధికార పార్టీకి మద్దతుగా బి టి పి ఎస్ కాంట్రాక్టులతో అగ్రిమెంట్ చేయిస్తూ ఏకపక్షంగా డబ్బులను తీసుకుంటూ, రెండు సంవత్సరాల నుండి కార్మికులకు అగ్రిమెంట్ చేయకుండా అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని, గుమస్తాలకు రెండు సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా చెల్లించే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రేక్కాడితే గాని డొక్కాడని , కష్టం చేసే కార్మికుల నోరు కొట్టే పద్ధతిలో ,ఈనాడు కాంట్రాక్టు మరియు వారి కొమ్ముకాస్తున్న కొంతమంది అధికార పార్టీ వాళ్లు వ్యవహరిస్తూ ఉన్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఇకనైనా కాంట్రాక్టర్ ముందుకు వచ్చే అగ్రిమెంట్ చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.కార్మికుల హక్కుల కోసం పనిచేస్తామనివారు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు మండల పట్టణ కార్యదర్శి లు జంగం మోహన్ రావు ,దుర్గేల సుధాకర్, ఎస్కే సర్వర్, అక్కి నరసింహారావు,గురజాల గోపి (కాంగ్రెస్ పార్టీ)బొగ్గు ముఠా అధ్యక్ష కార్యదర్శులు జక్కుల

రాజబాబు శ్రీకాకుళం వీరమల్లు, గుమస్తా సంఘం అధ్యక్ష కార్యదర్శులు భీమరాజు కృష్ణ ,తోట రమేష్, లింగస్వామి కోటయ్య నరసింహారావు ,దశరథ రాయల బిక్షం, మరియు బొగ్గు ముఠా గుమస్తా కార్మికులు పాల్గొన్నారు.

# లక్ష లోపు రుణమాఫీ అర్హులైన వారందరికీ అందేలా చర్యలు తీసుకోవాలి

## సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరాలి - రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంత కుమారి






వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 20 జనవాహిని ప్రతినిధి :- రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన లక్ష రూపాయల లోపు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రుణమాఫీ,జి. ఓ. 58, 59, గృహలక్ష్మి, ఆసరా పెన్షన్, నివాస స్థలాల పట్టాల పంపిణీ,గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం, తెలంగాణకు హరితహారం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రుణమాఫీ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ కృష్ణన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డిపిఓ తరుణ్ కుమార్, హార్టికల్చర్ అధికారి చక్రపాణి, ఈఈ/ పిఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్డిఎం రాంబాబు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ పథకం సంబంధించి నిధులు బ్యాంకులలో జమ చేయడం జరిగిందని, అర్హత గల రైతుల ఖాతాల వివరాలు అందించని వారి వివరాలు సేకరించి పోర్టల్ బ్యాంకుల వారీగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు, వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న అర్హులైన వారి భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వంజి. ఓ. నం. 58, 59 ద్వారా అవకాశం కల్పించి విధముగా లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరుగుతుందని అన్నారు.ఇంటి నివాస స్థలం కలిగిన అర్హులైన వారికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకున్న వారి సంబంధితుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన పెన్షన్ దారు స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. తెలంగాణ హరితహారం పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు జరుగుతుందని తెలిపారు.

# ఆయిల్ ఫామ్‌సాగుకు అనువైన పొలాలు...

- రైతులను ప్రోత్సహించండి
- 6000 ఎకరాల సాగుకు పరిణాళికలు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి







వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 20 జనవాహిని ప్రతినిధి :- జిల్లాలో అనువైన వాతావరణం ఉన్నందున రైతులను ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు.గురువారం ఆయిల్ ఫామ్ సాగుపై ఉద్యానవన,పట్టు పరిశ్రమ శాఖ మరియు హెల్తీ హార్డ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులు,రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ పంటలో భాగంగా రైతులను ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సహించాలన్నారు.జిల్లాకు నిర్దేశించిన 3 వేల ఎకరాల ఆయిల్ పామ్ సాగును 6 వేల ఎకరాల సాగుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలపై కిందిస్థాయి రైతుల్లో కూడా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. పంట సాగు విషయంలో ప్రభుత్వం సహకారం ఉంటుందని, పండిన పంటను ఆయిల్ కంపెనీలు తప్పనిసరిగా కొనే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆయిల్ ఫామ్ పంటల వల్ల మార్కెట్లో డిమాండ్ ఉంటుంది కానీ నష్టం వాటిల్లదనే నమ్మకాన్ని రైతులకు కల్పించాలన్నారు.పంట సాగుకు జాతీయ ఉపాధి హామీ పథకం అనుసంధానంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్లాలని, రైతులు నిర్భయంగా పంటల సాగు చేసేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు.వ్యవసాయ,ఉద్యానవన శాఖల అధికారులు ఏఈఓ ల సహకారంతో పంటల సాగుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ అధికారి చక్రపాణి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, హెల్తీ హార్డ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ భరత్, వ్యవసాయ,ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు మల్లికార్జున్, స్వరూప,వినోద్, శంకర్,రుద్ర మూర్తి, లక్ష్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఆయిల్ పామ్ సాగు విధానంపై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

# గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

- బంటారం ఎస్.ఐ. ఆనంద్ కుమార్



జనవాహిని న్యూస్: ( సెప్టెంబర్ 18 బంట్వారం :- పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని బంట్వారం ఎస్.ఐ. ఆనంద్ కుమార్ తెలిపినారు. వినాయక ఉత్సవాల సందర్భంగా బంట్వారం మండల పోలీస్ స్టేషన్ బుధవారం రోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ సమావేశంలో భాగంగా ప్రజాలందారు సామరస్యంగా, అందరూ కలిసి వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. డి.జే. లకు ఎటువంటి అనుమతి లేదు అని, నిబందనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ముందస్తుగా హెచ్చరించారు. బాధ్యతగా వేడుకలను చేసుకోవాలని, అత్యవసర పరిస్తితుల్లో 100 కు డయల్ చేయాలని, మండపాల వద్ద నిత్యం ఒకరూ కచ్చితంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోరాటాల ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు

## బంట్వరం జెడ్పీటీసీ సంతోష



జనవాహిని న్యూస్ సెప్టెంబర్ 20 బంట్వరం :- సుదీర్ఘ పోరాట ఫలితమే మహిళా బిల్లు ఆమోదమని బంటారం జడ్పిటిసి సంతోష ఒక ప్రకటనలో తెలిపారు.33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇక మహిళలకి పరిపాలనమ హిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విపలమయ్యాయి 33 శాతం రిజర్వేషన్ మహిళలకు కేటాయించిన వెంటనే మహిళలకు రక్షణ పెద్ద మొత్తంలో ఉంటుంది అని చర్చలు జరుగుతున్నాయి.ఏదైతే ఏముంది 33% మహిళలకు రిజర్వేషన్ ఇయ్యడం సంతోషం వికారాబాద్ జిల్లా కేంద్రంలో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి శాసన సభలో పంపే విధంగా చర్యలు తీసుకోవాలని బంట్వరం జెడ్పీటీసీ కోటపల్లి సంతోష , బుధవారం రోజు ఒక ప్రకటనలో తెలిపింది వంటింటి నుంచి ప్రపంచ వేదికల వరకు భారత మహిళల పాత్ర ఎంతో ఉంది. మహిళలు వారి స్వార్థం గురించి ఏనాడు ఆలోచించరు. స్త్రీల త్యాగాలు ఎనలేనివి.ఆధునిక భారత నిర్మాణంలో పురుషులతో కలిసి స్త్రీలు పోరాడారు.సరోజినీ నాయుడు, సుచేత కృపాలనీ ఈ బిల్లు కోసం దశాబ్దాలుగా పోరాడుతున్నాం. మహిళా రిజర్వేషన్ బిల్లు రాజీవ్ గాంధీ కల. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని నిర్ణయించేందుకు తొలిసారిగా రాజ్యాంగ సవరణ చేస్తూ రాజీవ్ గాంధీ బిల్లును తీసుకొచ్చారు. రాజ్యసభలో 7 ఓట్ల తేడాతో ఓడిపోయింది.ఆ తర్వాత పీఎం పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యసభలో ఆమోదించింది. ఫలితంగా స్థానిక సంస్థల ద్వారా దేశవ్యాప్తంగా 15 లక్షల మంది మహిళా నేతలు ఎన్నికయ్యారు. దీంతో, రాజీవ్ గాంధీ కల పాక్షికంగా మాత్రమే పూర్తయింది. ఈ బిల్లు ఆమోదంతో అది పూర్తవుతుంది గతంలో బీజేపీ సభ్యులు మహిళా బిల్లును అడ్డుకున్నారు. ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుంది. కానీ, బీజేపీ తెస్తున్న బిల్లులో కొన్ని భయాలు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 13 ఏళ్లుగా మహిళలు బిల్లు అమలు కోసం వేచిచూస్తున్నారు. ఇంకెన్నాళ్లు మహిళలు వేచిచూడాలి. వెంటనే కులగణన చేసి మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలి. %ాజ, ాు%. మరియు,%ాదీజ%,రిజర్వేషన్లపై కూడా నిర్ణయం 'తీసుకోవాలని, జడ్పిటిసి సంతోష డిమాండ్ చేసింది.

# ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల కృషి చేస్తే విజయం మనదే

-బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష



పెద్దపల్లి పట్టణం జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- బీఎస్పీలో చేరిన మడక గ్రామ గౌడ సంఘం నాయకులు బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి ఉష సమక్షంలో పెద్దపల్లి స్వగృహం నందు ఓదెల మండల నుండి చేరికల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మడక గ్రామం నుండి తూడి సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మ్యాడగోని లస్మయ్య మడక గౌడ సంఘం ఉపాధ్యక్షులు, పూదరి సదయ్య గౌడ్ సంఘం డైరెక్టర్, నేదురు శ్రీనివాస్ నేత, బర్ల రాకేష్, మరియు కనగర్తి గ్రామం పెండెం చంద్రయ్య ఆధ్వర్యంలో కొలిపాక ఓదెలు, పిట్టల చంద్రయ్యకు దాసరి ఉష పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఓదెల మండల కేంద్రానికి చెందిన బీరం రవి ఆధ్వర్యంలో 30మంది మహిళలు తూడి లక్ష్మి, పసేడ్ల స్వరూప, గనికంటి రాజమణి, దాసరి మనక్క, తుడి రామ, మంద ఓదెమ్మ, బీరం స్వరూప, తూడి సారక్క తదితరులు పార్టీలో చేరడం జరిగింది.అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ ఇంకెన్ని రోజులు దొరల చేతుల్లో బానిస సంకెళ్ల మధ్య ఉందామని చెప్పేసి నేడు బహుజన్ సమాజ్ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందన తెలియజేస్తూ, రానున్న రెండు నెలలు ప్రతి ఒక్కరు అహర్నిశలు శ్రమిస్తే పెద్దపల్లిలో బీఎస్పీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, ఓదెల మండల బీఎస్పి నాయకులు పిట్టల శివ, దొడ్డి అశోక్, పెండం చంద్రయ్య, దాసరి మల్లయ్య, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్య కోసం మైనార్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సుధారాణి



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 20 జనవాహిని ప్రతినిధి :- తెలంగాణ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గ సంక్షేమ శాఖ ద్వార విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించ కోరే పేద మైనారిటీ (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, జైనులు బౌద్ధులు మరియు పారసీలు) విద్యార్థులకు ముఖ్యమంత్రి విదేశీ విద్య పథకం (Chief Ministers Overseas Scholarships Scheme) స్ప్రింగ్ సీజన్ కొరకు దరఖాస్తులు కోరనైనదని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పథకం ద్వార పేద మైనారిటీలకు రూ.20.00 లక్షలు ఉపకార వేతనం మరియు ఒక వైపు విమాన రావణ ఖర్చులు క్రింద రూ.60 ,000/- వరకు మంజూరు చేయబడునని ఆమె తెలిపారు. డిగ్రీ (ఇంజనీరింగ్) లో 60% మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేట్ చేయుటకు మరియు పీ.హెచ్.డి చేయాలనుకునేవారు పీ.జి లో 60% మార్కులు పొందిన వారు అర్హులు.జనవరి- 2023 నుండి జూలై- 2023 మధ్యకాలములో విదేశీ విశ్వా విద్యాలయాలలో ప్రవేశం పొంది ఉన్న మైనారిటీ విద్యార్థులు పథకానికి అర్హులు. దరఖాస్తులు %www .telanganaepass. cgg.gov.in% ఆన్లైన్ వెబ్సైట్ ద్వార సమర్పించవలెనని తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీగా ఈ నేల 25 వరకు వరకు పొడిగించడం జరిగిందన్నారు.సాయంత్రం 05.00 గంటల వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి మైనారిటీస్ అబ్యార్తులు గమనించగలరని మరియు దరఖాస్తు చేసుకొన్నా హార్డ్ కాపీలు జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ కార్యాలయము, వికారాబాద్ యందు సమర్పించాలని కోరనైనది.పథకము యొక్క పూర్తీ వివరాలు, అర్హత ప్రమాణాలు, విద్య అర్హతలు, దరఖాస్తు చేసుకోవలసిన దేశాల వివరాలు, మ్యాన్డేటోరీ రిక్వైర్మెంట్స్ మరియు ఎంపిక విధానం పైన తెలుపబడిన వెబ్ సైట్ లో లభించును.




# చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట.

## కొత్త స్కీమ్ వివరాలు..


చిరు వ్యాపారులకు జీఎస్టీ విషయంలో పెద్ద ఊరటను ప్రభుత్వం కల్పిస్తోంది. రిటర్న్ ఫైలింగ్ జంజాటం నుంచి విముక్తి కల్పిస్తోంది.వార్షిక టర్నోవర్ రూ.1.50 కోట్లకు మించని, ఇతర రాష్ట్రాలతో ఎలాంటి లావాదేవీలు లేని వ్యాపారవేత్తల కోసం %+ూ%-కంపోజిషన్ స్కీమ్ ప్రవేశపెట్టబడింది.దీని కింద లిస్ట్ అయిన రిజిస్ట్రెంట్‌లు ప్రతి నెలా రిటర్న్‌లను సమర్పించాల్సిన అవసరం ఉండదు. పైగా లావాదేవీ రసీదులను కూడా సమర్పించాల్సిన అవసరం లేదు.జనరల్ ప్రాక్టీషనర్‌కు ప్రతి నెలా రిటర్న్‌ల దాఖలుచెయ్యవలసినతప్పనిసరి. ఈ స్కీమ్‌లో త్రైమాసిక లేదా వార్షికంగా రిటర్న్‌ల దాఖలు చేయండి. అలాగే అన్ని లావాదేవీల వివరాలను వేర్వేరుగా ఇవ్వాల్సిన అవసరం లేదు




# 50 లక్షల రుణంపై 33 లక్షలు ఆదా!

## ఆర్బీఐ కొత్త నిబంధనలతో ప్రయోజనం

బ్యాంకులు ఇప్పుడు గృహ రుణ ప్రక్రియను చాలా సులభతరం చేశాయి. లక్షలాది మంది కస్టమర్‌లు తమ కలలను నెరవేర్చుకోవడం సులభతరమైంది. ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గత ఏడాది నుంచి రెపో రేటును నిరంతరం పెంచుతూ వస్తోంది.అయితే ఇది అన్ని రకాల రుణగ్రహీతలను తాకింది. వారి ఈఎంఐ పెరిగింది. ప్రతినెలా వాయిదాలు పెద్దగా పెరగకపోవడమే కాకుండా కొన్ని బ్యాంకులు వడ్డీ చెల్లింపు వ్యవధిని పొడిగించాయి. అంటే రుణం చెల్లించేందుకు మరికొన్ని నెలల సమయం అదనంగా వచ్చింది. అయితే ఇప్పుడు ఆర్బీఐ రూల్ మార్చింది. మీరు బ్యాంకు నుండి గృహ రుణం తీసుకున్నట్లయితే, ఈ అవకాశం మీకోసమే. ఈ కొత్త రూల్ ప్రకారం, మీరు రూ.50 లక్షల వరకు గృహ రుణాలపై రూ.33 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చు. ఈ నియమం ఏమిటి..? మీరు ఎలా సేవ్ చేస్తారు? పూర్తి వివరాలు తెలుసుకుందాం.చాలా బ్యాంకులు తమ ఈఎంఐలను పెంచలేదు. దానికి బదులుగా వారు రుణ పదవీకాలాన్ని పొడిగించారు. ఆర్‌బీఐ పెంపు భారాన్ని బ్యాంకులు ఖాతాదారులపై మోపాయి. ఇప్పుడు కస్టమర్ల రుణ కాలపరిమితి పెరిగింది. మరికొద్ది నెలల్లో వారు రుణాలు చెల్లించాల్సి ఉంటుంది. అంటే రుణ వాయిదా అలాగే ఉంటుంది. కానీ నిర్ణీత వ్యవధి కంటే ఎక్కువ వ్యవధిలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు 20 సంవత్సరాల వ్యవధికి తీసుకున్న రుణాన్ని ఎక్కువ కాలం చెల్లించాల్సి ఉంటుంది. చౌక ఈఎంఐల హడావిడిలో కొందరు ఆత్మహత్యలు చేసుకుంటారు. వారు ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.మీరు 40 ఏళ్లపాటు రుణం తీసుకుంటే 7 శాతం వడ్డీ రేటు అనుకుందాం. అలాంటప్పుడు ఈఎంఐ లక్షకు రూ.600 అవుతుంది. 30 ఏళ్ల పాటు ఇదే లోన్ తీసుకుంటే లక్షకు రూ.665 ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి పెద్దగా పెరుగుదల ఉండదు. కానీ మీ రుణం పదేళ్లలోపు తిరిగి చెల్లిస్తారు కాబట్టి అదనపు వడ్డీ ఆదా అవుతుంది.



### కొత్త నిబంధనలు ఏం చెబుతున్నాయి

వాయిదాల భారం పెరగడంతో ఆర్‌బీఐ నిబంధనలను మార్చింది. 18 ఆగస్టు 2023న నిబంధనలు మారాయి.ఈ కొత్త నిబంధన ప్రకారం.. ఒక కస్టమర్ రూ.50 లక్షల రుణం మొత్తంపై రూ.33 లక్షల వరకు వడ్డీని ఆదా చేసుకోవచ్చు. కస్టమర్లను అడగకుండా మ్యూచువల్ లోన్ కాలపరిమితిని పొడిగించవద్దని ఆర్‌బీఐ బ్యాంకులను ఆదేశించింది. కస్టమర్లకు రెండు ఆప్షన్లు ఇవ్వాలి. ఈఎంఐని పెంచండి లేదా లోన్ వ్యవధిని పొడిగించండి. ఎంచుకోవడానికి అవకాశం ఇస్తుంది.

**50 లక్షలపై 33 లక్షలు ఆదా**

మీరు 20 సంవత్సరాలకు 7 శాతం స్థిర వడ్డీ రేటుతో గృహ రుణం తీసుకుంటారు. దానిపై రూ.38,765 ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. అంటే రూ.43.04 లక్షలు వడ్డీగా బ్యాంకుకు చెల్లించాలి.

రుణం తీసుకుని 3 సంవత్సరాలు పూర్తయినట్లు భావించండి. ఇప్పుడు 17 ఏళ్లు మిగిలి ఉన్నాయి. ఈ మూడేళ్లలో కస్టమర్ వడ్డీకి దాదాపు రూ.10.12 లక్షలు చెల్లించారు. ఇప్పుడు 50 లక్షలలో 46.16 లక్షల రుణం బకాయి ఉంది.

మీరు లోన్ కాలపరిమితిని పెంచకుండానే ని పెంచుతారు. అందుకే మీ రుణ వాయిదా రూ.44,978 అవుతుంది. 17 ఏళ్లలో 45.58 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అంటే 20 ఏళ్లలో మొత్తం 55.7 లక్షల రూపాయలను వడ్డీగా చెల్లించాల్సి ఉంటుందిమీరు %జువీ×%ని పెంచకుం డా లోన్ కాలపరిమితిని పొడిగిస్తే, పదవీకాలం 321 నెలలు అంటే 26 సంవత్సరాల కంటే ఎక్కువ. మూడేళ్లపాటు వడ్డీని చెల్లించిన తర్వాత, తదుపరి కాలానికి మీరు మొత్తం రూ.78.4 లక్షల వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది.

# ప్రమాదంలో చికిత్స పొందుతూ మరణిస్తే హెల్త్ ఇన్సూరెన్స్ వస్తుందా?




ప్రమాదంలో గాయపడిన వినోద్ ఎనిమిది రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు ఎన్ని ప్రయత్నాలు చేసినా అతడిని కాపాడలేకపోయారు. అతడి చికిత్సకు బిల్లు 6 లక్షల రూపాయలు అయింది.వినోద్‌కు 10 లక్షల రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్ కవర్ ఉంది. అయితే, ఇప్పుడు అతని మరణం తరువాత హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా అతని మెడికల్ ఖర్చులు క్లెయిమ్ చేయవచ్చా? అతని హాస్పిటల్ ఖర్చుల కోసం క్లెయిమ్ ఎలా చేయాలి? ఇటువంటి ప్రశ్నలు చాలా మందిలో తలెత్తుతుంటాయి.


### హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు ప్రధానంగా మూడు రకాలుగా వస్తాయి:

వ్యక్తిగత, కుటుంబ ఫ్లోటర్ అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్. ఇన్సూరెన్స్ కంపెనీల నియమాలు కంపెనీని బట్టి మారుతూ ఉంటాయి. వినోద్ లాంటి సమస్య ఉన్న పరిస్థితిలో సాధారణంగా ఏ నియమాలు వర్తిస్తాయో తెలుసుకుందాం.

బజాజ్ అలయన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ హెల్త్ ఇన్సూరెన్స్ టీమ్ హెడ్ భాస్కర్ నెహ్రూర్కర్ మాట్లాడుతూ.. వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలో, బీమా మొత్తం,ప్రయోజనాలు పాలసీదారుకు స్టాన్‌డర్డ్‌గాగానే ఉంటాయని చెప్పారు. పాలసీదారు మరణించిన తర్వాత పాలసీ ఆగిపోతుంది. పాలసీ సంవత్సరంలో ఎటువంటి క్లెయిమ్‌లు చేయకుంటే, కంపెనీ నిబంధనలు- షరతుల ప్రకారం ప్రీమియంను రీఫండ్ చేస్తుంది.వినోద్ విషయంలో అతని కుటుంబం వైద్య ఖర్చుల కోసం క్లెయిమ్ చేసుకోవచ్చని నెహ్రూర్కర్ చెప్పారు. ఇన్సూరెన్స్ కంపెనీ క్లెయిమ్ మొత్తాన్ని డైరెక్ట్ గా ఆసుపత్రికి బదిలీ చేస్తుంది. ఆసుపత్రి హెల్త్ ఇన్సూరెన్స్ నెట్‌వర్క్‌లో లేకుంటే, పాలసీలో పేర్కొన్న నామినీ తాము చేసిన ఖర్చుల కోసం క్లెయిమ్ చేయాల్సి ఉంటుంది. ఇన్సూరెన్స్ కంపెనీ ఆ క్లెయిమ్ కోసం చెల్లింపు చేస్తుంది. పాలసీలో నామినీ లేకుంటే కోర్టు నుంచి వారసత్వానికి సంబంధించిన లెటర్ అవసరం అవుతుంది. అలా అన్ని నిబంధనలు పూర్తి చేసిన తరువాత వినోద్ చట్టపరమైన వారసుడికి బీమా కంపెనీ క్లెయిమ్ చెల్లింపును చేస్తుంది.

ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్‌లో మొత్తం కుటుంబం ఒకే బీమా మొత్తాన్ని అందుకుంటుంది. ఉదాహరణకు.. కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే మీరు 10 లక్షల రూపాయల బీమా మొత్తాన్ని తీసుకుంటారు. ఆపై కుటుంబంలోని ఎవరైనా 10 లక్షల రూపాయల వరకు చికిత్స పొందవచ్చు. పాలసీ సంవత్సరంలో సభ్యులందరూ కలిసి 10 లక్షల రూపాయల వరకు క్లెయిమ్ చేయవచ్చు.

వినోద్‌కు ఫ్లోటర్ పాలసీ ఉంటే దానిలో తగినంత కవర్ మిగిలి ఉంటే, అతని బంధువులు వైద్య ఖర్చుల కోసం క్లెయిమ్ చేయవచ్చు. నిబంధనల ప్రకారం.. బీమా కంపెనీ చేసిన క్లెయిమ్‌ను చెల్లిస్తుంది. ఈ విధానంలో పాలసీదారుడు మరణించినా రెన్యూవల్ టైం వరకు పాలసీ యాక్టివ్ గా ఉంటుంది. కుటుంబ సభ్యులు కవరేజీని పొందుతూనే ఉంటారు.



# పురుషుల్లో అంగస్తంభన సమస్యకు వెల్లుల్లిని ఇలా తింటే సరిపోతుంది?

:ప్రతి ఇంట్లో ఉండే అత్యంత సాధారణ వంటగది మూలికలలో వెల్లుల్లి ఒకటి. శతాబ్దాలుగా వెల్లుల్లిని రుచి కోసమే కాకుండా ఆరోగ్య గుణాల కోసం కూడా ఉపయోగిస్తున్నారు.వెల్లుల్లిలోని అధిక పోషక విలువలు మరియు ఔషధ గుణాలు అనేక వాస్కులర్ మరియు శ్వాసకోశ రుగ్మతలను నయం చేస్తాయి.

ఆశ్చర్యకరంగా, వెల్లుల్లిని ఉపయోగించడం అంగస్తంభనతో కూడా సహాయపడుతుంది. అంగస్తంభన అనేది మీ జీవితాన్ని ఆత్రుతగా మరియు నిరాశకు గురిచేసే వ్యక్తిగత సమస్య. కానీ మీరు అంగస్తంభన సమస్యల నుండి బయటపడటానికి వెల్లుల్లిని ఉపయోగించవచ్చు.వెల్లుల్లి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు అంగస్తంభన సమస్యకు అద్భుతంగా పనిచేస్తుంది. వెల్లుల్లిలో పాలీసల్ఫైడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పాలీసల్ఫైడ్‌లు శరీరంలో %ఎ2ూ% ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఈ %ఎ2ూ% గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, రక్త నాళాలను సడలిస్తుంది మరియు రక్తపోటును తగ్గిస్తుంది. హృదయ సంబంధ వ్యాధులు మరియు అధిక రక్తపోటు అంగస్తంభనకు ప్రధాన ప్రమాద కారకాలు కాబట్టి, వెల్లుల్లి ఈ సమస్యలను నయం చేస్తుంది. ఇది కాకుండా, వెల్లుల్లిలో అల్లిసిన్ అనే బయోయాక్టివ్ సమ్మేళనం ఉంటుంది, ఇది రక్త ప్రసరణను బాగా మెరుగుపరుస్తుంది మరియు తద్వారా అంగస్తంభనను నయం చేస్తుంది.వెల్లుల్లి నపుంసకత్వ అవకాశాలను నివారిస్తుందిఅధ్యయనాల ప్రకారం, ప్రతిరోజూ మూడు నుండి నాలుగు వెల్లుల్లి రెబ్బలను నమలడం వల్ల అంగస్తంభన సమస్య రాకుండా చేస్తుంది. మీరు ఇప్పటికే అంగస్తంభన సమస్యలను ఎదుర్కొంటున్నట్లయితే, పచ్చి వెల్లుల్లి రెబ్బలను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల మూడు నెలల్లో పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల ఉంటుంది.

### వెల్లుల్లి మరియు తేనె మిశ్రమం

అంగస్తంభనను మెరుగుపరచడానికి వెల్లుల్లిని ఉపయోగించే మరొక మార్గం పాలు లేదా తేనెతో తినడం.

# మీరు అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నారా..

## అయితే ఈ ఇంటి చిట్కాలు పాటించండి..!

: ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల ప్రజలు అనేక ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ సమస్యలలో ఒకటి అధిక కొలెస్ట్రాలఅయితే శరీరంలో కొలెస్ట్రాల్ రెండు రకాలు. ఒకటి మంచి కొలెస్ట్రాల్ కాగా మరొకటి చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ మీ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే చెడు కొలెస్ట్రాల్ గుండె, ఇతర వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. సమయానికి కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం. మీరు కూడా కొలెస్ట్రాల్ సమస్యతో ఇబ్బంది పడుతుంటే, కొన్ని ఎఫెక్టివ్ హోం రెమెడీస్ సహాయంతో మీరు కొలెస్ట్రాల్ సమస్యను నియంత్రించుకోవచ్చు.

### అవిసె గింజలు

అవిసె గింజలు శరీరంలోని అనేక సమస్యలను దూరం చేయడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఈ గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తాయి. కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు క్రమం తప్పకుండా ఒక గ్లాసు గోరువెచ్చని నీరు లేదా పాలలో ఒక టేబుల్ స్పూన్ గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్స్ కలిపి త్రాగాలి. ఈ పానీయం కొలెస్ట్రాల్ ను నియంత్రించడంలో సహాయపడుతుంది.




### వెల్లుల్లి

కొలెస్ట్రాల్ రోగులకు వెల్లుల్లి దివ్యౌషధం. ఇందులో ఉండే లక్షణాలు కొలెస్ట్రాల్ స్థాయిని సాధారణీకరించడంలో సహాయపడతాయి. మీరు పెరిగిన కొలెస్ట్రాల్‌ను నియంత్రించాలనుకుంటే.. ప్రతిరోజూ ఉదయం, రాత్రి నిద్రపోయే ముందు కొన్ని పచ్చి వెల్లుల్లి రెబ్బలను నమలండి. ఇది కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది.

పల్లీలతో మసాలా కూర ఎలా తయారుచేసుకోవాలో తెలుసా?

### యాపిల్ వెనిగర్


యాపిల్ వెనిగర్ కొలెస్ట్రాల్ వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఇది కొలెస్ట్రాల్ రోగులకు సమర్థవంతమైన నివారణ. దీని కోసం, ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా యాపిల్ సైడర్ వెనిగర్ మిక్స్ చేసి, బాగా మిక్స్ చేసి ఈ డ్రింక్ ను రెగ్యులర్ గా తాగాలి. ఇది కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయకరంగా ఉంటుంది.

### కొత్తిమీర విత్తనాలు

యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే కొత్తిమీర కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి అనేక పోషకాలు వీటిలో లభిస్తాయి. ఒక చెంచా కొత్తిమీరను నీళ్లలో మరిగించి వడగట్టి తాగాలి. ఇది కొలెస్ట్రాల్ రోగులకు సమర్థవంతమైన నివారణ.

### ఉసిరికాయ

ఉసిరికాయ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు. మీరు అధిక కొలెస్ట్రాల్‌తో ఇబ్బంది పడుతుంటే రోజూ ఒక ఉసిరికాయ తినండి. లేదా ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో 1 టీస్పూన్ ఉసిరి పొడిని కలిపి తాగండి.




# రోజూ పసుపు నీటితో ముఖం శుభ్రం చేసుకుంటే ఏమవుతుందో తెలుసా..?

హిందూ సంప్రదాయంలో పసుపుకు ఉన్న ప్రత్యేకత అంతా ఇంత కాదు.అటు ఆయుర్వేదికంగాను,ఇటు పూజల్లో ప్రతమ స్థానంలో నిలుస్తుంది పసుపు.స్త్రీలకు పసుపు కుంకుమ ఎంతో సోభాగ్యన్ని ఇస్తాయి .అలాంటి పసుపు రోజూ రాసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ఫలితాలు కలుగుతాయని అందరికీ తెలుసు,కానీ చాలామందికి సమయం లేక దాని ఆయుర్వేదిక్ గుణాలను కూడా కోల్పోతున్నారు.అలా సమయం లేనివారు సాధారణ నీళ్లతో మొహం శుభ్రం చేసుకున్నట్టే,పసుపు నీళ్లతో శుభ్రం చేసుకోవడం వల్ల కూడా అటువంటి ఫలితాల నే పొందవచ్చు అని ఆయుర్వేద నిపుణులు కూడా చెబుతున్నారు.ఆ పసుపు నీళ్లతో ఎలా శుభ్రం చేసుకోవాలో,వాటి ఇతర ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం పదండి.. పసుపులో యాంటీ ఫంగల్ ,యాంటీసెప్టిక్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి.అంతే కాక సోడియం,ఐరన్,పొటాషియం, విటమిన్లు,ఐరన్ ఇందులో పుష్కలంగా లభిస్తాయి.పసుపు నీళ్లు అప్లై చేసుకునే విధానం..ముందుగా స్టవ్ మీద ఓ గిన్నెలో ఒక గ్లాసు నీళ్లు వేసి, అందులో ఒక స్పూన్ పసుపు వేసి బాగా ఉడకనివ్వాలి. తరువాత ఇవి బాగా మరిగి ఆఫ్ గ్లాస్ అయిన తర్వాత దించేసి చల్లారనివ్వాలి.ఆ తర్వాత ఈ నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.



సమంత తాజాగా తన ప్రస్తుత పరిస్థితి, ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి చెప్పింది. ఇక యువతకు సందేశాన్ని ఇచ్చే ప్రయత్నం చేసింది. తన జీవితంలో పాటించే మూడు సూత్రాలను తెలిపింది. నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు సమంత ఇచ్చిన సమాధానాలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇవన్నీ ఒకెత్తు అయితే.. తన ఫ్రెండ్ వెన్నెల కిషోర్‌కు లవ్యూ ఫర్ ఎవర్ అంటూ చెప్పిన విషెస్ హాట్ టాపిక్ అవుతున్నాయి. నెక్స్ట్ ప్రాజెక్ట్ మీద ఇంకా ఎలాంటి ప్లాన్స్ లేవు.. ఇంకా ఏదీ ఫిక్స్ కాలేదు.. కానీ చాలా సెలెక్టివ్‌గా చేస్తాను.. నా కంఫర్ట్ జోన్‌కు అవతల ఉండే సినిమాలే చేస్తాను అని సమంత చెప్పుకొచ్చింది. యాక్షన్ అడ్వెంచర్లు చేయాలని ఉంటుంది.. సిటాడెల్‌లో అద్భుతమైన యాక్షన్ సీక్వెన్సులుంటాయి.. షూటింగ్ చేయడం ఎంతో కష్టంగా అనిపించింది. కానీ ఎంతో ఇష్టంగా చేశాను.. అని సమంత చెప్పుకొచ్చింది. సమంత పాటించే మూడు సూత్రాలు ఇవేనట. ఏం జరిగినా దాని నుంచి బయటకు రావాలి.. ప్రశ్నించడం మానేయాలి.. ఏం జరుగుతుందో అదే జరుగుతుంది.. నిజాయితీ, సత్యం అనే వాటితో ముందుకు వెళ్లాలి అనే వాటిని సమంత పాటిస్తుందట. యూత్ తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా ఉండేందుకు ఏమైనా సలహాలు, సూచనలు ఇవ్వండి అని సమంతను ఓ నెటిజన్ అడిగారు. నేను వారిని తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా కాపాడగలను అని అనుకుంటున్నాను.. అయ్యో ఇక నా జీవితం ఇంతే.. అంతా అయిపోయింది దేవుడా? అని బాధపడుతుంటారు.. కానీ అది మీకు జరిగి నష్టం కానే కాదు.. అలాంటప్పుడే మీ జీవితం స్టార్ట్ అయినట్టు..మీరు వెళ్లే దారిలో ఎన్నో అడ్డంకులు, కష్టాలు వస్తాయి.. తప్పవు.. వాటిని ఎదుర్కోవాల్సిందే.. వాటిని ఎదుర్కొనే తరుణంలో మీరే స్ట్రాంగ్ అవుతారు.. అంత శక్తి మీలో ఉందని కూడా మీరు తెలుసుకోలేరు.. నాక్కూడా అదే జరిగింది.. 25 ఏళ్లకు నేను ఇలా వస్తాను అని నిలబడతాను అని అనుకోలేదు.. నా జీవితంలో జరిగిన పరిస్థితులను ఎదుర్కొన్నాను.. నేను ఇంత స్ట్రాంగ్‌గా, ధైర్యంగా ఒకప్పుడు ఉండేదాన్ని కాదు.. జీవితమంటే అదే అంటూ సమంత చెప్పుకుంటూ పోయింది. ఇక సమంత తన ఫ్రెండ్ వెన్నెల కిషోర్‌కు లవ్ యూ ఫర్ ఎవర్ అంటూ విషెస్ చెప్పిన పోస్ట్ కూడా వైరల్ అవుతోంది.

## నేను కూడా అలా అనుకోలేదు
### సమంత



## అప్పుడు అలా మోసపోయాడా..?

టాలీవుడ్ కింగ్ నాగార్జున నటించిన మన్మథుడు సినిమాకు ప్రత్యేక స్థానం ఉంటుంది. నాగ్ నటించిన చిత్రాల్లో ఎన్నో ఎవర్ గ్రీన్ క్లాసిక్ హిట్స్ ఉంటాయి. అందులో మన్మథుడు కూడా ఉంటుంది. రీసెంట్‌గానే మన్మథుడు సినిమాను మళ్లీ థియేటర్లో రిలీజ్ చేశారు. మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. థియేటర్లు హౌస్ ఫుల్ అయ్యాయి. వింటేజ్ డీఎస్పీ, నాగ్‌లను చూసి అంతా నాటి కాలానికి వెళ్లిపోయారు. పాటలకు థియేటర్లో మోత మోగిపోయింది. అలా మన్మథుడు సినిమాను బాగానే సెలెబ్రేట్ చేసుకున్నారు ఫ్యాన్స్. అయితే సోషల్ మీడియా ఎప్పుడు ఎంత వేగంగా పని చేస్తుందో, అందులో నెటిజన్లు ఎంత షార్ప్‌గా ఉన్నారో చెప్పాల్సిన పని లేదు. ఏదైనా ట్యూన్ వస్తే.. అది ప్రపంచంలోని ఏ మూల నుంచి కాపీ కొట్టారో చెబుతున్నారు.. ఏదైనా ఒక షాట్, సీన్ పెడితే.. అది ఏ హాలీవుడ్ మూవీలోంచి తీసుకొచ్చారో క్షణాల్లో బయటపెట్టేస్తున్నారు. అలా సోషల్ మీడియా ద్వారా ఎన్నో విషయాలు బయటకు వస్తున్నాయి.

తాజాగా మన్మథుడు సినిమాలోని పారిస్ సీన్, ఆ బ్లాక్ గురించి ఓ నిజం బయటకు వచ్చింది. ఆ సీన్ అసలు పారిస్‌లోనే జరగలేదట. ఆ ప్లేస్ పారిస్‌లోనే లేదట. అది ఆస్ట్రియాలో ఉందట. అంటే 20 ఏళ్ల క్రితం ఆస్ట్రియాను ప్యారిస్ అని చెప్పి జనాలను భలే మోసం చేసేశాడు నాగార్జున అండ్ టీం. నీళ్లంటే భయం, ఆ బ్రిడ్జ్ దాటను అని నాగార్జున అనే సీన్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఆ బ్రిడ్జ్ ప్యారిస్‌లో లేదట. ఆస్ట్రియాలో ఉందట.

## చంద్రముఖి ఆగమనానికి రంగం సిద్ధం..
### 24న గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్





కొరియోగ్రాఫర్, యాక్టర్, ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలా మల్టీ టాలెంటెడ్ రాఘవ లారెన్స్ హీరోగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ మూవీ 'చంద్రముఖి 2'అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ సినిమాను సీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా మూవీగా సెప్టెంబర్ 28న ఈ సినిమా విడుదలవుతుండగా తెలుగు రాష్ట్రాల్లో 'చంద్రముఖి 2' చిత్రాన్ని శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఇక రీసెంట్‌గా రిలీజైన 'చంద్రముఖి 2' ట్రైలర్ సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ రేంజ్‌కి తీసుకెళ్లిందనే చెప్పాలి.

## అందరినీ మెప్పించిన కెవిన్




బిగ్‌బాస్ ద్వారా కెవిన్ సోషల్ మీడియాలో ఎక్కువగా పాపులర్ అయ్యాడు. బుల్లితెర ఆడియెన్స్‌కు, సోషల్ మీడియా నెటిజన్లకు కెవిన్ క్లోజ్ అయ్యాడు. తమిళ బిగ్ బాస్ మూడో సీజన్‌లో కెవిన్ తన ప్రవర్తనతో అందరినీ మెప్పించాడు. టాప్ 5 కంటెస్టెంట్‌గా నిలిచాడు. అయితే కెవిన్ అప్పటి నుంచీ సరైన సక్సెస్ కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాడు. కానీ ఇంత వరకు కెవిన్ వెండితెరపై బ్లాక్ బస్టర్ కొట్టలేదు. కానీ ఈ ఏడాది కెవిన్‌కు కలిసి వచ్చింది. దా దా చిత్రంతో కెవిన్ కోలీవుడ్‌లో అందరినీ ఆశ్చర్యపరిచాడు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కించిన దా దా చిత్రంతో కెవిన్ హిట్ కొట్టేశాడు. ఇప్పుడు అదే సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. దా...దా... సినిమాను ఒలింపియా మూవీస్ సంస్థ ఎస్ అంబేత్ కుమార్ సమర్పించగా తెలుగులో శ్రీమతి నీరజ సమర్పిస్తున్నారు. పాన్ ఇండియా మూవీస్, జె కె ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా రిలీజ్ చేస్తున్నాయి. ఈ మూవీకి ఎమ్మెస్ రెడ్డి నిర్మాతగా.. శ్రీకాంత్ నూనెపల్లి, శశాంక్ చెన్నూరు సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా పా పా చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్బంగా నిర్మాత ఎం ఎస్ రెడ్డి మాట్లాడుతూ.. తమిళంలో మంచి యూత్‌ఫుల్, లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలిచి కొన్ని కోట్ల రూపాయలు వసూళ్లు చేసిన దా..దా.. చిత్రాన్ని ని పా..పా.. అంటూ తెలుగులో తీసుకొస్తున్నామని తెలిపాడు. ఎన్నో పెద్ద సంస్థలు పోటీ పడినా తెలుగులో ఇలాంటి సినిమాని మా సంస్థ తీసుకురావాలని భావించామని అన్నాడు. అందుకే పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టామని తెలిపాడు. ఇప్పుడు ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశాం.. అతి త్వరలో గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్ నిర్వహిస్తామని నిర్మాత పేర్కొన్నాడు. తెలుగు ప్రేక్షకులు కొత్తదనాన్ని ప్రోత్సహించడంలో ముందుంటారని, అలానే పా...పా...ని కూడా తెలుగులో మంచి బ్లాక్ బస్టర్ చేస్తారనే నమ్మకం ఉందని నిర్మాత తెలిపాడు.



## కెమెరా కండ్లన్నీ ఆమె మీదనే..!

ప్రముఖ పారిశ్రామిక వేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ గణేశ్ చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారని తెలిసిందే. అంబానీ కుటుంబానికి ముఖ్యంగా సినీ ఇండస్ట్రీతో మంచి అనుబంధం ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తన ఇంట ఏదైనా వేడుక జరిగితే బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌తోపాటు వివిధ సినీ పరిశ్రమలకు చెందిన హీరోహీరోయిన్లు, ఇతర ప్రముఖులకు ఆహ్వానం అందిస్తుంటారు. ఈ వేడుకల్లో సినీ ప్రముఖులు సందడి చేశారు. అంబానీ ఇంట గణేశ్ చతుర్థి వేడుకల్లో ఆయా ఇండస్ట్రీకి చెందిన హీరోహీరోయిన్లు సందడి చేశారు. ముఖ్యంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నా ఈ వేడుకల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కెమెరా కండ్లన్నీ చీరకట్టులో క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో సింగిల్‌గా వెళ్తున్న రష్మిక మందన్నాపైనే పడ్డాయి. రష్మికా జీ అంటూ మీడియా సిబ్బంది ఈ బ్యూటీని తమ కెమెరాల్లో బంధించేందుకు పోటీ పడ్డారు. ఇప్పుడీ విజువల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఈ వేడుకలకు బాలీవుడ్ నుంచి షారుఖ్ ఖాన్-గౌరీ ఖాన్ ఫ్యామిలీ, సల్మాన్ ఖాన్, మాధురీ దీక్షిత్ దంపతులు, పూజా హెగ్డే, రకుల్ ప్రీత్ సింగ్-జాకీ భగ్నానీ, ఐశ్వర్యరాయ్ బచ్చన్, రన్‌వీర్ సింగ్-దీపికా పదుకొణె, నయనతార-విఘ్నేష్ శివన్, కియారా-సిద్ధార్థ్ మల్హోత్రా, రితేశ్ దేశ్‌ముఖ్-జెనీలియా, అతియా శెట్టి-కేఎల్ రాహుల్, అహాన్ శెట్టి, అనన్య పాండే, సారా అలీఖాన్, ఇబ్రహీం ఖాన్, జాన్వీ కపూర్, అలియా భట్, శ్రద్ధా కపూర్, హేమమాలిని, రేఖా, కరిష్మా కపూర్, రకుల్ ప్రీత్ సింగ్, షాహిద్ కపూర్, అజయ్ దేవ్‌గణ్, రోహిత్ శెట్టి, ఆదిత్యా రాయ్ కపూర్, అర్జున్ కపూర్ తదితరులు హాజరయ్యారు. ఈ ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.